సూర్య
స్వేచ్ఛ దినపత్రిక
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
ఆదివారం | 2 | ఫిబ్రవరి | 2025 | పేజీలు : 22



## 'సూర్య' క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే సత్యనారాయణ రావు




2 లో



# మధ్య తరగతి ప్రజల వికాసమే లక్ష్యంగా




- రూ. 12 లక్షల వరకు నో ఇన్ కమ్ టాక్స్ • స్లాబు రేట్లలో భారీగా మార్పులు
- ప్రధాన మంత్రి ధన్ ధ్యాన్య కృషి యోజన ప్రకటన • కిసాన్ క్రెడిట్ కార్డుల పరమితి పెంపు
- ఎస్సీ, ఎస్టీ మహిళల కోసం ప్రత్యేక పథకం • అంగన్ వాడీ కేంద్రాలకు కొత్త హంగులు
- అన్ని జిల్లా ఆసుపత్రుల్లో డే కేర్ కేన్సర్ సెంటర్లు • ఉమ్మడి జిల్లాకు నిరాశే
- లోక్ సభలో బడ్జెట్ ను ప్రవేశ పెట్టిన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

సూర్యబ్యూరో ఉమ్మడివరంగల్, ఫిబ్రవరి 01, మధ్య తరగతి ప్రజల వికాసమే లక్ష్యంగా రాబోయే ఐదేళ్ల కు ప్రణాళిక సిద్ధం చేశామని ది పవర్ ఆఫ్ రైజింగ్ మిడిల్ క్లాస్ పేరుతో బడ్జెట్ ను ప్రవేశ పెడుతున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. శనివారం పార్లమెంట్ లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్ సభలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో మధ్య తరగతి ప్రజలకు అత్యధిక ప్రాధాన్యం కల్పించింది. ఈ సారి బడ్జెట్ లో సున్నా పేదరికమే లక్ష్యంగా పేదలు, యువత మిగతా 2లో..

### స్టేషన్ ఘనపూర్ ప్రాంత ప్రజలకు

## అందుబాటులో కోర్టు ఏర్పాటు



- సమస్యలు త్వరగా పరిష్కారం అవుతాయి
- ప్రతి కేసుపై ప్రత్యేక దృష్టి సారించాలి
- సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకోవాలి
- రాష్ట్ర హైకోర్టు జడ్జి సూరేపల్లి నంద

8 లో

## బ్రతికినంత కాలం బిసి వాదమే

- బీసీలు ఐక్యత కు కలిసి నడుద్దాం
- రాజ్యాధికారం కోసం బిసిలు ఏకం అవుదాం
- తీన్మార్ మల్లన్న తో చేయి చేయి కలుపుదాం
- బిసి ఉద్యమ నాయకులు చాపర్తి కుమార్

5 లో





### మధ్య తరగతి వేతన జీవులకు

# భారీ పన్ను ఉపశమనం

**12 లక్షల వరకు ఆదాయానికి పన్ను లేదు**

**అధిక మూల ధన వ్యయం, దీర్ఘ కాలిక వృద్ధికి ప్రోత్సాహం**

**సంస్కరణల ద్వారా విదేశీ పెట్టుబడులు**

**సినియర్ చార్టర్డ్ అకౌంటెంట్ తిప్పర్తి రాఘవ రెడ్డి**



హనుమకొండ , ఫిబ్రవరి 01, మేజర్ న్యూస్ సూర్య, మధ్య తరగతి వేతన జీవులకు కేంద్ర బడ్జెట్ భారీ పన్ను ఉపశమనం లభించిందని సినియర్ చార్ట ర్డ్ అకౌంటెంట్ తిప్పర్తి రాఘవ రెడ్డి తెలిపారు. కేంద్ర బడ్జెట్ పై తిప్పర్తి రాఘవ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సమర్పిం చిన బడ్జెజ్ లో ఆర్థిక వృద్ధి, మధ్య తరగతి ప్రజలకు పన్ను ఉపశమనం, వ్యాపార ప్రోత్సాహం పై దృష్టి సారించినట్లు చెప్పారు. ప్రధానంగా 12 లక్షల వరకు ఆదా యానికి పన్ను మినహాయింపు మూల ధన వ్యయం పెంపు ఎంఎస్ ఎంఈ , స్టార్టప్ లకు మద్దతు, భీమా రంగంలో ఎఫ్‌డిఐ సంస్కర ణలు ఉన్నాయని పేర్కొన్నారు. దీర్ఘకాలిక పెట్టుబడులపై ప్రభావం, ఆర్థిక స్థిరత్వం వంటి సమస్యలు వెలుగులోకి వచ్చాయన్నారు. 12 లక్షల వరకు ఆదాయానికి పన్ను లేదని సెక్షన్ 87ఏ కింద రిబేట్ 7 లక్షల నుండి 12 లక్షల కు పెంపు మధ్య తరగతి ఆదాయ వర్గాలకు పెను ఊరట అన్నారు. దీని వల్ల వినియోగం ఆటోమొబైల్ , రిటైల్ రంగాల్లో వృద్ధి జరుగుతుందన్నారు. స్టార్టప్‌లకు రుణ మద్దతు పెంపు వల్ల క్రెడిట్ గ్యారంటీ పరిమితి 10 కోట్ల నుండి 20 కోట్లకు పెంపు స్టార్టప్ తక్కువ ఖర్చుతో రుణాలు పొందేందుకు అవకాశం ఉందని తెలిపారు. ఎంఎస్ఎంఈ ల పెట్టుబడి , టర్నోవర్ పరిమితులు 2.5 రెట్లు, 2 రెట్లు పెంపు, వ్యాపారాల వృద్ధికి సహకారం వల్ల చిన్న వ్యాపారులకు రుణ సదుపాయం పెరుగుతుందని చెప్పారు. వృద్ధుల వడ్డీ ఆదాయపు టిడిఎస్ పరిమితి 50 వేల నుండి 1 లక్ష కు పెంపు వల్ల ఆర్థిక భారం వారికి ఆర్థిక భారం తగ్గుతుందని సీనియర్ చార్టర్డ్ అకౌంటెంట్ తిప్పర్తి రాఘవ రెడ్డి తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరా అంతరాయం

కన్నాయిగూడెం,ఫిబ్రవరి 01(మేజర్ న్యూస్ సూర్య ) : ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలో ఆదివారం కన్నాయిగూడెం మరియు ఏటూరు సబ్ స్టేషన్ లో మరమ్మత్తుల కారణంగా మరియు ఏటూరునాగారం నుండి కన్నాయిగూడెం వచ్చే 33 కేవీ లైన్ లో ఇన్సులేటర్ మార్చుతున్నందున నేడు (ఆదివారం )ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడును కావున మండలంలో విద్యుత్ వినియోగదారులు రైతులు సహకరించగలరని కన్నాయిగూడెం విద్యుత్ శాఖ ఏఈ స్వామి ప్రతికా ప్రకటనలో తెలిపారు.వ్యవసాయ కూలీలు అధికంగా ఉన్నందువలన త్రాగు నీరు కరెంటు ఉన్న సమయంలో అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు.

### మధ్య తరగతి ప్రజల

# వికాసమే లక్ష్యంగా

మొదటి పేజీ తరువాయి..
రైతులు మహిళ లకు ప్రత్యేక ప్రాధాన్యత ఉండేలా చూశామన్నారు.

### 12 లక్షల వరకూ నో ఇన్ కమ్ టాక్స్...

ఆదాయ పన్ను పై కేంద్ర బడ్జెట్ బడ్జెట్ లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కీలక ప్రకటన చేశారు. 12 లక్షల వరకు వ్యక్తిగత ఆదాయ పన్నును మినహాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు. స్టాండర్డ్ డిడక్షన్ తో కలుపుకొంటే 12 లక్షల వరకు పన్ను సున్నాగా ఉంటుందని తెలిపారు. డిడక్షన్ లలో జీవిత బీమా, మెడికల్, విద్యా, గృహ రుణాలను ఏడాదిలో 8 లక్షల వరకు చేసుకోవచ్చు. ఇవన్ని కలుపుకుంటే 12 లక్షల వరకు పన్ను వినహాయింపు లభిస్తుంది.

### కిసాన్ క్రెడిట్ కార్డుల పరిమితి పెంపు...

కేంద్ర ప్రభుత్వం రైతులకు తీపి కబురు చెప్పింది. కిసాన్ క్రిడిట్ కార్డుల పరిమితి ని పెంచింది. 3 లక్షల నుంచి 5 లక్షల కు పెంచుతున్నట్లు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. కిసాన్ క్రిడెట్ కార్డు ద్వారా ఇచ్చే రుణాలకు వడ్డీ 4 శాతం లేదా అంతకన్నా తక్కువగా ఉంటుంది. ఈ కార్డు పొందిన వారికి ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన, జీవన జ్యోతి బీమా యోజన వర్తిస్తుంది. కేసీసీ పరిమితి చాలా కాలంగా సవిరించలేదు. తాజాగా ఈ పరిమితిని పెంచుతూ తీసుకున్న నిర్ణయం రైతాంగానికి ఊరట కలిగించనున్నది. పట్టణ పేదలకు కూడా గుడ్ న్యూస్ చెప్పారు. రూ. 30 లక్షల పరిమితితో వారి కోసం యూపిఐ లింక్డ్ క్రిడిట్ కార్డులు తీసుక రాబోతున్నట్లు ప్రకటించారు.

### ఎస్సీ, ఎస్టీ మహిళలకు టర్మ్ లోన్ పథకం...





బడ్జెట్ లో షెడ్యూల్ కులాలు, తెగలకు చెందిన మహిళలకు నిర్మలా సీతారామన్ తీపి కబురు చెప్పారు. ఎస్సీ, ఎస్టీ మహిళ కోసం టర్మ్ లోన్ పథకాన్ని ప్రకటించారు. ఈ పథకం కింద వచ్చే ఐదేళ్లలో 2 కోట్ల వరకు రుణాలు అందించనున్నట్లు తెలిపారు. పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ మహిళలకు ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. తొలిసారి సొంత వ్యాపారాలను ప్రారంభించే వారు, ఉన్న వ్యాపారులను విస్తరించాలనుకునే మహిళలకు ఈ పథకం ఉపయోగపడుతుంది.

### అంగన్ వాడీ కేంద్రాలకు కొత్త హంగులు...

అంగన్ వాడీ కేంద్రాలకు కొత్త హంగులు దిద్దనున్నట్లు ఆర్థిక శాఖ మంత్రి ప్రకటించారు. అదేవిధంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలో బ్రాడ్ బ్యాండ్ సేవలు అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. నేటి ప్రపంచంలో కీలకంగా మారిన ఏఐ (అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) ను విద్యా రంగంలో వినియోగించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు ఆర్థిక మంత్రి తెలిపారు. సంస్కరణలు అమల చేసే ప్రోత్సాహకాలు అందచేస్తామన్నారు.

### ధన్ ధాన్య యోజన....

పీఎం ధన్ ధాన్య్ కృషి యోజన అనే కొత్త ప థకాన్ని ప్రకటించారు. తక్కువ పంటల ఉత్పాదకత కలిగిన ప్రాంతాలకు సహాయం చేయాలనే ఉద్దేశంతో ఈ పథకాన్ని తీసుకొచ్చినట్లు తెలిపారు. ఉత్పాదకతను పెంపొందిచడానికి, వ్యవసాయాన్ని వైవిధ్య పరచడానికి , నీటి పారుదల సౌకర్యాలను మెరుగు పరచడం, పంటకోత అనంతరం నిల్వ సామర్థ్యాన్ని బలోపేతం చేయడానికి సహాయ పడుతుంది.

# ‘సూర్య‘ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే సత్యనారాయణ రావు

శాయంపేట, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేసేందుకు ప్రతినిత్యం ప్రత్యేక కథనాలు ప్రచురిస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలిచే ఎత్రిక సూర్య దినపత్రిక అని భూపాలపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం సూర్య దినపత్రిక రిపోర్టర్‘ మంత్రి రమేష్ బాబు‘ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా సూర్య దినపత్రిక ‘2025‘ క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యనారాయణ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని పేద ప్రజల పక్షాన నిలబడి, ప్రజలకు





ప్రభుత్వానికి వారధిగా ప్రజా సమస్యలపై స్పందిస్తూ ప్రజల పక్షాన నిలబడాలని అన్నారు. ప్రజాసంక్షేమం కోసం పత్రికలు తమ వంతుగా సూచనలు, సలహాలు చేయాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో బడుగు బలహీన వర్గాల పేద ప్రజల కోసం చేపడుతున్న సంక్షేమ పథకాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కార్మిక మినిమం వేజెస్ బోర్డు మెంబర్ భాషను చంద్రప్రకాష్, పరకాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్, మాజీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి చక్రపాణి, సామల మధుసూదన్, రవీందర్, చిందం రవి, దుబాసి కృష్ణమూర్తి, చంద్ర మౌళి తదితరులు పాల్గొన్నారు

# శాసన మండలి ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**-రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**-ఎన్నికల ప్రవర్తన నియమవళిని పకడ్బందీగా అమలు చేయాలి**

**-ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ**

**-ఎమ్మెల్సీ ఎన్నికల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన సీఈఓ**






మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి-01, మేజర్ న్యూస్ (సూర్య ): శాసనమండలి సభ్యుల ఎన్నికలు సజావుగా జరిగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు.శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలపై ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మచారీ తో కలసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ , నిజామాబాద్ మెదక్, ఆదిలాబాద్ పట్టభద్రులు, టీచర్స్ శాసన మండలి సభ్యుల స్థానానికి , ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయుల స్థానానికి ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందని అన్నారు.ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికలు జరిగే జిల్లాల వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలు చేయాలని, 24 గంటలు , 48 గంటలు, 72 గంటలలో తీసుకోవాల్సిన చర్యల పై రిపోర్ట్ అందించాలని అన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగులు, గోడ రాతలు, జెండాలు, ప్రకటనలు తొలగించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని అన్నారు. శాసనమండలి ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఫిబ్రవరి 3న విడుదల చేయడం జరుగుతుందని , ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ, ఫిబ్రవరి 11న స్క్రూట్నీ, ఫిబ్రవరి 13 లోపు ఉపసంహరణ గడువు ఉంటుందని, ఫిబ్రవరి 27న పోలింగ్ జరుగుతుందని, మార్చి 3న ఫలితాలు ఉంటాయని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి తుది ఓటర్ల జాబితా తయారు చేయాలని, పెండింగ్ లో ఉన్న టీచర్స్, పట్టభద్రుల ఓటరు దరఖాస్తులను పరిశీలించి ఫిబ్రవరి 7 లోపు పరిష్కరించాలని సీఈఓ అధికారులకు ఆదేశించారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి జిల్లాలో ఎంసిఎంసి కమిటీలను వెంటనే ఏర్పాటు చేసి పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మీడియాలలో వచ్చే ప్రసారాలను పరిశీలించాలని అన్నారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు కట్టుదిట్టంగా జరగాలని, ఎక్కడా ఎటువంటి అలసత్వం ఉండటానికి వీలు లేదని అన్నారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడ అవసరమైన వసతులు కల్పించాలని, ఫిబ్రవరి 27న ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లు చేసే సన్నద్ధంగా ఉండాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ సమయంలో ప్రచారానికి అవసరమైన అనుమతులను నిబంధనలను ప్రకారం జారీ చేయాలని అన్నారు. ఎన్నికల సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించేందుకు మాస్టర్ ట్రైనర్లను గుర్తించాలని తెలిపారు. బ్యాలెట్ డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్లకు అనువైన ప్రదేశాలను ఎంపిక చేయాలని, ఎన్ని జంబో బ్యాలెట్ నార్మల్ బ్యాలెట్ బాక్సులు ఉన్నాయో సరి చూసుకోవాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం కు ప్రిసైడింగ్ అధికారి, 3 పోలింగ్ అధికారులు ఉండే విధంగా సిబ్బందిని గుర్తించాలని అన్నారు. శాసన మండలి సభ్యుల ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయలేని మారుమూల ప్రాంతాల్లో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించ వచ్చని అన్నారు. ఎన్నికలు విధులు నిర్వహించే సిబ్బందికి సర్టిఫికెట్లు జారీ చేసి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అకౌంటింగ్ బృందాలు, ఎంసిసి బృందాలు, ఫ్లైయింగ్ స్క్వాడ్, వీ.ఎస్.టి , వీ.వి.టి మొదలగు బృందాలను వెంటనే ఏర్పాటు చేయాలని తెలిపారు. పట్టభద్రులు, ఉపాధ్యాయుల కలిపి 1000 దాటని చోట కామన్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని అన్నారు. ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ ప్రక్రియ పక్కాగా నిర్వహించాలని, ఉమ్మడి కరీంనగర్ అదిలాబాద్ మెదక్ నిజామాబాద్ జిల్లాల పట్టభద్రులు టీచర్స్ స్థానాలకు సంబంధించిన నామినేషన్ కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లో, ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ టీచర్స్ స్థానానికి సంబంధించిన నామినేషన్ నల్గొండ కలెక్టరేట్లో స్వీకరించడం జరుగుతుందని, దీనికి అనుగుణంగా అక్కడ అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ జిల్లాలో ఉపాధ్యాయులకు సంబంధించి 16 పోలింగ్ కేంద్రాల పరిధిలో మొత్తం 1658 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి కు సంబంధించిన నిబంధనలను కట్టుదిట్టం గా అమలు చేస్తున్నామని అన్నారు.ఈ సమావేశంలో జెడ్.పి సీ.ఈ.ఓ పురుషోత్తం, ఆర్.డి.ఓ కృష్ణవేణి, డి.పి.ఓ హరిప్రసాద్, సి.పి.ఓ సుబ్బారావు, హెచ్.సెక్షన్ సూపరింటెండెంట్ మదన్ మోహన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## పదవ తరగతి విద్యార్థులందరూ ఉన్నత శ్రేణిలో ఉత్తీర్ణులు కావాలి

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**పదవ తరగతి విజయోస్తు స్మార్ట్ లెర్నింగ్ మెటీరియల్ ఆవిష్కరణ**

జనగామ అర్బన్, ఫిబ్రవరి 01, మేజర్ న్యూస్ సూర్య: వచ్చే పదవ తరగతి వార్షిక పరీక్షల్లో జిల్లాలోని పదవ తరగతి విద్యార్థులందరూ ఉన్నత శ్రేణిలో ఉత్తీర్ణులు కావాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న విజయోస్తు కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ సౌజన్యంతో ముద్రించిన పదవ తరగతి గణితం విజయోస్తు స్మార్ట్ లెర్నింగ్ మెటీరియల్ ను కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని నిపుణులైన గణిత ఉపాధ్యాయులు తయారు చేసిన ఈ స్టడీ గైడ్ ను జిల్లాలోని పదవ తరగతి విద్యార్థులందరికీ అందించాలని సూచించారు. స్టడీ మెటీరియల్ ను ఉపయోగించుకొని విద్యార్థులు గణితంలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని, అలాగే పదో తరగతి ఫలితాల్లో జిల్లాను మొదటి స్థానంలో నిలపాలని కోరారు. ఉపాధ్యాయులు ఈ స్టడీ మెటీరియల్ లోని అన్ని అంశాలను విద్యార్థులచే సాధన చేయించాలన్నారు. గణితంలో విజయోస్తు పుస్తకాన్ని రూపొందించినందుకు గాను జిల్లాకు చెందిన గణిత ఉపాధ్యాయులను కలెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో మాదంశెట్టి రమేష్, ఏఎంఓ బొమ్మనబోయిన శ్రీనివాస్, జీసీడీఓ గౌసియా బేగం, ప్లానింగ్ సెక్టోరియల్ అధికారి తోట రాజు, ఏసీజీఈ రవికుమార్, పరీక్షల విభాగం కార్యదర్శి చంద్రభాను, తెలంగాణ గణిత ఫోరం నుంచి ఉపాధ్యాయులు వాసుదేవ రెడ్డి, లింగం, మాడిశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.







### హైకోర్టు జడ్జి ని మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్, ఎస్పీ



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 1,మేజర్ న్యూస్ (సూర్య ): మహబూబాబాద్ జిల్లా లో హైకోర్టు జడ్జి సూరిపల్లి నంద ని పర్యటనకు వచ్చారు. జిల్లా కేంద్రంలోని డోర్నకల్ రోడ్డు లో ఉన్న ఆర్ సి కన్వెన్షన్స్ వారి ప్లాటినం రెస్టారెంట్ లో జడ్జిని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే అందజేశారు. అలాగే మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ కూడా జడ్జిని కలిసి పూల బొకే ను అందజేశారు.

### శాసన మండలి ఎన్నికలకు

# కట్టుదిట్టమైన ఏర్పాట్లు







**రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**ఎన్నికల ప్రవర్తన నియమవళిని పకడ్బందీగా అమలు చేయాలి**

**ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ**

**ఎమ్మెల్సీ ఎన్నికల పై జిల్లా కలెక్టర్ లతో**

**వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన సీఈఓ**

హనుమకొండ, ఫిబ్రవరి 01 మేజర్ న్యూస్ సూర్య: శాసనమండలి సభ్యుల ఎన్నికలు సజావుగా జరిగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్ , టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలపై ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ పి.ప్రావీణ్య అధికారులతో కలిసి వీడియో సమావేశంలో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ , నిజామాబాద్ మెదక్, ఆదిలాబాద్ పట్టభద్రులు, టీచర్స్ శాసన మండలి సభ్యుల స్థానానికి , ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయుల స్థానానికి ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందని తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికలు జరిగే జిల్లాల వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలు చేయాలని, 24 గంటలు , 48 గంటలు, 72 గంటలలో తీసుకోవాల్సిన చర్యల పై రిపోర్ట్ అందించాలని అన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగులు, గోడ రాతలు, జెండాలు, ప్రకటనలు తొలగించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని తెలిపారు.శాసనమండలి ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఫిబ్రవరి 3న విడుదల చేయడం జరుగుతుందని , ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ, ఫిబ్రవరి 11న స్క్రూట్నీ, ఫిబ్రవరి 13 లోపు ఉపసంహరణ గడువు ఉంటుందని, ఫిబ్రవరి 27న పోలింగ్ జరుగుతుందని, మార్చి 3న ఫలితాలు ఉంటాయని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి తుది ఓటర్ల జాబితా తయారు చేయాలని, పెండింగ్ లో ఉన్న టీచర్స్, పట్టభద్రుల ఓటరు దరఖాస్తులను పరిశీలించి ఫిబ్రవరి 7 లోపు పరిష్కరించాలని సీఈఓ అధికారులకు ఆదేశించారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి జిల్లాలో ఎంసిఎంసి కమిటీలను వెంటనే ఏర్పాటు చేసి పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మీడియాలలో వచ్చే ప్రసారాలను పరిశీలించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు కట్టుదిట్టంగా జరగాలని, ఎక్కడా ఎటువంటి అలసత్వం ఉండటానికి వీలు లేదని తెలిపారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడ అవసరమైన వసతులు కల్పించాలని, ఫిబ్రవరి 27న ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లు చేసి సన్నద్ధంగా ఉండాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ సమయంలో ప్రచారానికి అవసరమైన అనుమతులను నిబంధనలను ప్రకారం జారీ చేయాలని అన్నారు. ఎన్నికల సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించేందుకు మాస్టర్ ట్రైనర్లను గుర్తించాలని తెలిపారు. బ్యాలెట్ డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్లకు అనువైన ప్రదేశాలను ఎంపిక చేయాలని, ఎన్ని జంబో బ్యాలెట్ నార్మల్ బ్యాలెట్ బాక్సులు ఉన్నాయో సరి చూసుకోవాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం కు ప్రిసైడింగ్ అధికారి, 3 పోలింగ్ అధికారులు ఉండే విధంగా సిబ్బందిని గుర్తించాలని పేర్కొన్నారు. శాసన మండలి సభ్యుల ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయలేని మారుమూల ప్రాంతాల్లో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించ వచ్చని అన్నారు. ఎన్నికలు విధులు నిర్వహించే సిబ్బందికి సర్టిఫికెట్లు జారీ చేసి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అకౌంటింగ్ బృందాలు, ఎంసిసి బృందాలు, ఫ్లైయింగ్ స్క్వాడ్, వీ.ఎస్.టి , వీ.వి.టి మొదలగు బృందాలను వెంటనే ఏర్పాటు చేయాలని తెలిపారు. పట్టభద్రులు, ఉపాధ్యాయుల కలిపి 1000 దాటని చోట కామన్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని అన్నారు. ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ ప్రక్రియ పక్కాగా నిర్వహించాలని, ఉమ్మడి కరీంనగర్ అదిలాబాద్ మెదక్ నిజామాబాద్ జిల్లాల పట్టభద్రులు టీచర్స్ స్థానాలకు సంబంధించిన నామినేషన్ కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లో, ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ టీచర్స్ స్థానానికి సంబంధించిన నామినేషన్ నల్గొండ కలెక్టరేట్లో స్వీకరించడం జరుగుతుందని, దీనికి అనుగుణంగా అక్కడ అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య మాట్లాడుతూ , జిల్లాలో ఉపాధ్యాయులకు సంబంధించి 24 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి కు సంబంధించిన నిబంధనలను కట్టుదిట్టం గా అమలు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. సమావేశం లో అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, ఆర్డీవోలు రమేష్ రాథోడ్ , కె నారాయణ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

---

# బ్రతికినంత కాలం బిసి వాదమే

వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి1 మేజర్ న్యూస్(సూర్య): శతబ్దాలుగా బిసిల ఐక్య పోరాటాలు నడిపిస్తూ ఉద్యమాన్ని బతికిస్తున్న ఎందరో నాయకులు పార్టీలకు,వర్గాలకు అతీతంగా నడిపిస్తున్న వారి కృషి అభినందనీయం. ఎంత పెద్ద ఉద్యమం అయినా ఓ వ్యక్తితోనే మొదలు అవుతుందని జగమెరిగిన సత్యం. రాజకీయాలు రాచరికా లు మారుతున్న ప్రస్తుత సమయంలో ఉప్పెనలా ఉద్యమ కెరటమై పార్టీలకు, వర్గాలకు, సంఘాలకు అతీతంగా సబ్బండ వర్గాలను ఏకం చేసుకుంటూ వరంగల్ ఆరట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో ఫిబ్రవరి 2న అందరి ఆమోదంతో నిర్వహిస్తున్న బిసిల యుద్ధభేరికి ప్రతి ఒక్కరు రా వాల్సిన సమయం వచ్చిందని అని చాపర్తి కుమార్ పిలుపునిచ్చారు. బీసీ కదన రంగాన్ని భుజాన వేసుకున్న తీన్మార్ మల్లన్నకు చేయి చేయి కలుపుదాం బీసీ రాజ్యాధికారాన్ని సాధించుకుందాం అనే నినాదం తో చాపర్తి కుమార్ సైకిల్ యాత్ర చేపట్టారు.

**బిసిలు ఏకం అవుదాం**

ఎల్లతరబడి జెండాలు మోసి జేజేలు కొట్టి అలసి పోయి జీవితాలు





త్యాగం చేసిన ఘనత బిసిలకె దక్కుతుతుంది.సామాజిక పరంగా ఎదిగిన బిసిలు రాజకీయంగా అత్యంత వెనక పడి ఉన్నామన్నదీ ప్రతీ ఒక్కరం ఒప్పుకోవాల్సిందేనని,ఇంకా నుంచి నా బతుకంతా బిసి వాదమే అని లక్ష గొంతుకలు కలిసి గర్జించే తీన్మార్ మల్లన్న వేదిక కోసం సిద్ధమై బానిసత్వం వద్దని పిల్లల భవిష్యత్తు కు కలిసి నడుద్దాం అని కుమార్ అన్నారు.

**రాజ్యాదికారం కోసం కలిసి నడుద్దాం**

చదువు,సంస్కారం,సమ సమాజంపై అవగాహన ఉన్న రాజకీయ వెనకాబాటుతో రాజ్యాధికారం చేయి చిక్కించుకోవడం లేదని కుమార్ అన్నారు. ఆలోచిద్దాం యుద్ధభేరి కధన రంగానికి వస్తే కలిసి ఆలోచిద్దాం రాజ్యాధికారం సాధించుకుందాం.మల్లన్న చేపట్టిన యుద్ధభేరికి వస్తే లక్ష గొంతుకలై కనిపిస్తాం అధికారము,42శాతం రాజకీయ రిజర్వేషన్లు, నిరుదగోగులకు శాపంగా మారిన ఈ డబ్ల్యూఎస్, చదువుకోవడానికి, స్కాలర్షిప్ ఇలా బిసి సమస్యలపై ఉద్యమానికి ఊపిరి పోద్దాం అన్నారు.

---



## స్థానిక ఎన్నికలు నిర్వహించేం దుకు సిద్ధంగా ఉండాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

**-రాబోయే గ్రామ పంచాయతీ, స్థానిక ఎన్నికల పై సమీక్షా**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి.1, మేజర్ న్యూస్ (సూర్య ): రాబోయే గ్రామ పంచాయతీ, స్థానిక సంస్థల ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందు కు అధికారులు సన్నద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధత పై స్థానిక సంస్థల, రెవిన్యూ అదనపు కలెక్టర్ లు లెనిన్ వత్సల్ టొప్పో, వీరబ్రహ్మాచారీ లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలకు త్వరలో నోటిఫికేషన్ రానున్న నేపథ్యంలో ఎంపీటీసీ పరిధి చెక్ చేసుకోవాలని, ఎంపిడీఓ లు ఈ అంశం పై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. మండల స్థాయిలో అందుబాటులో ఉన్న సిబ్బంది ఎన్నికల సమయంలో ఏ బాధ్యతలను నిర్వర్తించాలో స్పష్టమైన ప్రణాళిక తయారు చేసుకోవాలని అన్నారు. ఎన్నికలు వస్తే చేయాల్సిన పనులను మండల పంచాయతీ అధికారి, ఎంపిడిఓ కలిసి లిస్ట్ ఔట్ చేసుకోవాలని, ప్రతి పనికి ఒక అధికారికి బాధ్యతలు అప్పగించాలని, అవసరమైన సిబ్బంది, మెటీరియల్ వివరాలు అందించాలని కలెక్టర్ సూచించారు. అసెంబ్లీ ఎన్నికలు, పార్లమెంట్ ఎన్నికలు, స్థానిక సంస్థ ఎన్నికలు వేరువేరుగా ఉంటాయని, స్థానికత పరిస్థితుల ఆధారంగా పోలింగ్ కేంద్రాలను విభజించాలని, క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, ఎన్నికల వ్యయ పరిశీలనకు అవసరమైన బృందాలు ఏర్పాటు చేసుకుని సన్నద్ధంగా ఉండాలని అన్నారు.ఈ సమావేశంలో డిపిఓ హరిప్రసాద్, జడ్పీ సీఈవో పురుషోత్తం, సి.పి.ఓ సుబ్బారావు, డి.ఈ.ఓ డాక్టర్ రవీందర్ రెడ్డి, మాస్టర్ ట్రైనర్ రాములు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపురం మండల కేంద్రము లో టింబర్ డిపో ఏర్పాటు చేయాలి



వెంకటాపురం నూగూరు ఫిబ్రవరి సూర్య మేజర్ న్యూస్ : వెంకటాపురం మండల కేంద్రము లో టింబర్ డిపో ఏర్పాటు చేయాలి కార్పెంటర్ జిల్లా నాయకులు కట్ల .నర్సింహా చారి డిమాండ్ చేశారు వెంకటాపురం మండల కేంద్రము లో స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఆవరణలో కార్పెంటర్ యూనియన్ (సి.ఐ.టి.యు) మండల కమిటీ సమావేశం ముదపాక వీరబ్రహ్మాచారి అధ్యక్షతన జరిగింది.ఈ యొక్క సమావేశంకు కార్పెంటర్ జిల్లా నాయకులు కట్ల .నర్సింహా చారి ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడుతూ,ఈ రాష్ట్రంలో కార్పెంటర్ కార్మికులు పనులు లేక చాలా ఇబ్బందుల్లో ఉన్నారని అన్నారు, అంతేకాకుండా ఈ యొక్క కార్మికులకు ప్రభుత్వం రాయితీ పై లోన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు, ప్రతి కార్మికులకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు, కార్మికులకు ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ద్వారా ఇబ్బందులు కలిగించ వద్దని కోరారు , వెంకటాపురం మండల కేంద్రము లో టింబర్ డిపో ఏర్పాటు చేసి వీరికి పని కల్పించి వీరి కుటుంబాలని ఆదుకోవాలని డిమాండ్ చేశారు, ఈ సమావేశం లో కార్పెంటర్ కార్మికులు రామాచారి, శ్రీను,శివ,నాగాచారి, తదితరులు పాల్గొన్నారు

## నూతన బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో యాకయ్యను సన్మానించిన ప్రజా సంఘాల నాయకులు



నర్సింహుల పేట ఫిబ్రవరి 1 సూర్యా మేజర్ న్యూస్. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపీడీఓ కిన్నెర యాకయ్యను ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో నీటి ఎద్దడిని ఎదుర్కోవడానికి ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు మందుల యాకుబ్, కురంది సురేష్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు చుక్క వెంకన్న, మందుల వెంకన్న, నకిరేకంటి నాగరాజు, చుక్క అశోక్,నకిరేకంటి గణేష్, మందుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ



వెంకటాపురం నూగూరు ఫిబ్రవరి 1 సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో శనివారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది అందించడం జరిగింది. అంకన్నగూడెం గ్రామానికి చెందిన తాటి జయమ్మ కు 45,000 నూగురు కాలనీకి చెందిన శ్యామల ప్రవీణ్ కు 19,000 వెంకటాపురం కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ తరపున పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్,మాజీ జెడ్పిటిసి పాయం రమణ,బాలసాని వేణు,యూత్ మండల అధ్యక్షులు సాయి కృష్ణ, వంకాయల వెంకటేశ్వర్లు,గాందెర్ల నాగేశ్వరరావు,గుండమల్ల కిరణ్,యాసం.కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 3 నుంచి ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ

### ఎమ్మెల్సీ ఎన్నికల పై జిల్లా కలెక్టర్ లతో రాష్ట్ర ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి విడియో సమీక్ష సమావేశం

వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి1 మేజర్ న్యూస్(సూర్య): జిల్లాలో ఉపాధ్యాయు లశాసన మండలి ఎన్నికలకు సంబంధించి ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.జిల్లాలోని13 మండలాల పరిధిలో 2304 మంది ఓటర్లు ఉన్నారని, 13 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అకౌంటింగ్ బృందాలు, ఎంసిసి బృందాలు, ఫ్లైయింగ్ స్క్వాడ్, వీ.ఎస్.టి , వీ.వి.టి మొదలగు బృందాలను నియమించినట్లు కలెక్టర్ తెలిపారు.శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. జిల్లా కలెక్టరేట్ నుంచి ఆదనవు కలెక్టర్ సంధ్యా రాణి,డి ఆర్ ఓ విజయలక్ష్మి,తహసీల్దార్ ఇక్బాల్,పర్యవేక్షకులు రంజిత్ తదితరులు ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ, ఖమ్మం,వరంగల్ ఉపాధ్యాయుల స్థానానికి ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందని అన్నారు.ఎన్నికల నేపథ్యంలో జిల్లాల వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలు చేయాలని,24 గంటలు , 48 గంటలు,72 గంటలలో తీసుకోవాల్సిన చర్యల పై రిపోర్ట్ అందించాలని అన్నారు.రాజకీయ పార్టీలకు సంబంధించిన హోల్డింగులు,గోడ రాతలు, జెండాలు,ప్రకటనలు తొలగించాలని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల జాబితా,పెండింగ్ లో ఉన్న ఓటరు దరఖాస్తులను పరిశీలించి ఫిబ్రవరి 7 లోపు పరిష్కరించాలని సీఈఓ అధికారులకు ఆదేశించారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి జిల్లాలో ఎంసిఎంసి కమిటీలను వెంటనే ఏర్పాటు చేసి పత్రికలు,ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మీడియా లలో వచ్చే ప్రసారాలను పరిశీలించాలని అన్నారు. ఎన్నికల అమలు కట్టుదిట్టంగా జరగాలని, పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అవసరమైన వసతులు కల్పించాలని, ఫిబ్రవరి 27న ఉదయం 8 నుంచి సాయంత్రం 4




గంటల వరకు పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా సన్నద్ధంగా ఉండాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ సమయంలో ప్రచారానికి అవసరమైన అనుమతులను నిబంధనలను ప్రకారం జారీ చేయాలని అన్నారు. ఎన్నికల సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించేందుకు మాస్టర్ ట్రైనర్లను గుర్తించాలని తెలిపారు.బ్యాలెట్ డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్లకు అనువైన ప్రదేశాలను ఎంపిక చేయాలని, ఎన్ని జంబో బ్యాలెట్,నార్మల్ బ్యాలెట్ బాక్సులు ఉన్నాయో సరి చూసుకోవాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం కు ప్రిసైడింగ్ అధికారి, ముగ్గురు పోలింగ్ అధికారులు ఉండే విధంగా సిబ్బందిని గుర్తించాలని అన్నారు.పట్టభద్రులు,ఉపాధ్యాయుల కలిపి 1000 దాటని చోట కామన్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని అన్నారు.ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ ప్రక్రియ పక్కాగా నిర్వహించాలని,ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ టీచర్స్ స్థానానికి సంబంధించిన నామినేషన్ నల్గొండ కలెక్టరేట్లో స్వీకరించడం జరుగుతుందని,దీనికి అనుగుణంగా అక్కడ అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని సీఈఓ అన్నారు.




# చెరుకూరులో హైవే ఫైట్

### రౌడీలను తలపిస్తున్న టాక్సీవాలా నడిరోడ్డు పైన ఫైటింగ్ భయభ్రాంతుల్లో ప్రయాణికులు

వాజేడు ఫిబ్రవరి 1 మేజర్ సూర్య: ములుగు జిల్లా వాజేడు మండలంలోని చెరుకూరు జంక్షన్ వద్ద జాతీయ రహదారిపై చత్తీస్గడ్ కు చెందిన టాక్సీవాలాలు జాతీయ రహదారి పైనే ముష్టి యుద్ధానికి దిగారు .అంతేకాకుండా ప్రయాణికులను భయభ్రాంతులకు గురిచేస్తూ విచక్షణ కోల్పోయి




ప్రవర్తిస్తున్నారు. వీరిపై అధికారులు చర్యలు తీసుకోకపోవడమే ప్రధాన కారణమని గతంలో ఎన్నోసార్లు ప్రయాణికులపై చెయ్యి చేసుకొని రక్తం కారే విధంగా ప్రయాణికులను గాయపరిచినప్పటికీ ఏ అధికారి కూడా పట్టించుకోకపోవడం తో టాక్సీవాలాలు మితిమీరి ప్రవర్తిస్తున్నారు. అధికారులు కనుక పట్టించుకోని పక్షంలో చెరుకూరులో హత్యలు జరిగే ప్రమాదం ఉందని చుట్టుపక్కల వాసులు భయాందోళన చెందుతున్నారు. ఇప్పటికే ఎంతోమంది మహిళలను లైంగికంగా వేధింపులు గురిచేస్తున్నట్లు



ఆరోపణలు ఉన్న వారిపై చర్యలు లేకపోవటంతో బాధితులు కూడా ఇతర రాష్ట్రాలకు చెందిన వారు కావడంతో వారు ఏం చేయలేని పక్షంలో ఉండిపోవడం, జీపు డ్రైవర్లు ఆడిందే ఆట పాటిందే పాటగా మారిందని ఇప్పటికైనా అధికారులు చొరవ చూపి చెరుకూరు జంక్షన్ వద్ద వారిని గాడిన పెట్టాలని చుట్టుపక్కల ప్రజలు కోరుతున్నారు.



# మార్కండేయ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



శాయంపేట, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రంలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి, భక్త మార్కండేయ దేవాలయ సముదాయంలో శనివారం ఆలయ చైర్మన్ భాసని సూర్య ప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించిన మార్కండేయ జయంతిని పురస్కరించుకుని మహర్షి భక్త మార్కండేయ జయంతిని వేద మంత్రోచ్చారణ ల నడుమ మార్త రాజ్ కుమార్ ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భూపాలపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఆలయ ప్రధాన అర్చకులు మార్త రాజ్ కుమార్, అర్చకులు మార్త పవణ్ కుమార్, వంగరి సుధీర్ లు, ఎమ్మెల్యేకు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మార్కండేయునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే జీఎస్సార్ మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధికి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. మార్కండేయ స్వామి ఆలయ అభివృద్ధికి తన వంతుగా సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కార్మిక మినిమం వేజెస్ బోర్డు సభ్యులు బాసని చంద్రప్రకాష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి, పరకాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రవీందర్, మాజీ చైర్మన్ పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పీటిసి చల్లా చక్రపాణి, మాజీ సర్పంచ్ కందగట్ల రవి, దుబాసి కృష్ణమూర్తి, మాజీ ఎంపీటీసీ వావిలాల వేణు, నాయకులు చిందం రవి, భాషని మార్కండేయ, సామల మధుసూదన్, బాసని చంద్రమౌళి, వెంకటపతి, సామల రవీందర్,రవిపాల్ పాల్గొన్నారు.





## ముమ్మరంగా కుంభాభిషేక ఉత్సవాల ఏర్పాట్లు

కాళేశ్వరం ఫిబ్రవరి 1 (మేజర్ న్యూస్ సూర్య): జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రసిద్ధిగాంచిన అరణ్య శైవ క్షేత్రం శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయా లో , ఈనెల 7, 8, 9 తేదీలలో జరగనున్న కుంభాభిషేక ఏర్పాట్ల పనులను ఆలయ ఈవో మహేష్ ఆధ్వర్యంలో ముమ్మరంగా కొనసాగి స్తున్నారు. ఈ ఆలయ ప్రాంగణంలో నాలుగు దిక్కుల, నాలుగు రాజాగోపు రాలు, ప్రధాన ఆలయ అనుబంధ దేవాలయాలైన, శ్రీ శుభానందా దేవి, శ్రీ సరస్వతి దేవి ఆలయాల రాజగోపురాల పైకి వెళ్లి కలశాలకు సంప్రోక్షణ నిర్వహించేందుకు కర్రలచే పంజర ఏర్పాట్లు చేసి, సుమారు 30 మంది పండితులు గోపురం పైకి వెళ్లే విధంగా చెక్కలతో తాత్కాలికంగా మెట్ల నిర్మాణం ఆలయ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ముందుగా ఆది దేవుడైన విజయ గణపతి ఆలయంలో ప్రత్యేక పూజల కార్యక్రమాలు జరుపనున్నారు. మూడు రోజులపాటు జగద్గురు శృంగేరి పీఠాధిపతుల దివ్య ఆశీస్సులతో, తూని తపోవన పీఠాధిపతి సచ్చిదానంద సరస్వతి స్వామి చేతుల మీదుగా లోక కళ్యాణార్థం శత చండీ మహా రుద్ర సహస్ర పట్టాభిషేక మహా కుంభ మహోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి ఒక ప్రకటనలో తెలిపారు.






## ఉప తాసిల్దారుగా బాధ్యతలు స్వీకరించిన అనిల్ బాబు

జఫర్గ గడ్, ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్ సూర్య: జఫర్గడ్ మండల నూతన ఉప తాసిల్దారుగా వీరేంద్ర చారి అనిల్ బాబు శనివారం తాసిల్దార్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇదే మండలంలో మండల ఆర్ఐ గా పనిచేస్తూ ఉప తాసిల్దారుగా పదోన్నతి రావడం జరిగింది. ఇదే మండలంలో మరల ఉపతాహసిల్దారిగా బాధ్యతలు స్వీకరించడం సంతోషంగా ఉందన్నారు. మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ బాధ్యతలు స్వీక రించిన బాల రామస్వామి తాసిల్దార్ కార్యాలయంలో మండల ఆర్ఐగా సిహెచ్ బాల రామస్వామి శనివారం బాధ్యతలు స్వీకరించడం జరిగింది. కొడకండ్ల మండలం నుండి జాఫర్ గడ్ మండలానికి మండల ఆర్ ఐ గా బదిలీ చేయబడింది.

# ప్రజల నడ్డివిరిచి బడా కార్పొరేట్ శక్తులకు భరోసా ఇచ్చిన కేంద్ర బడ్జెట్

## కేంద్ర బడ్జెట్ నిరసిస్తూను బడ్జెట్ పత్రాల దహనం

నర్సంపేట, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్ (సూర్య): కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ ప్రజలను వంచన చేసి బడా కార్పోరేట్ శక్తులకు ఉడిగం చేసే విధంగా ఉందని, ప్రజలకు ఆశలకు దగ్గరగా లేని బడ్జెట్ ప్రవేశపెట్టారని నిరసిస్తూ శనివారం రోజున నర్సంపేట పట్టణం వరంగల్ రోడ్డు కూడలి వద్ద బడ్జెట్ పత్రాలను ప్రజాసంఘాల ఆధ్వర్యంలో దహనం చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడు శోభన్ నాయక్, సిఐటియు రాష్ట్ర నాయకురాలు కాసు మాధవి మాట్లాడుతూ 2025–26 బడ్జెట్ తమ రాజకీయ అవసరాలకు తప్ప, దేశ సమ్మిళిత వృద్ధిని ఏమాత్రం పట్టించుకున్నట్లు లేదని హేదేవ చేశారు. కేంద్ర ప్రభుత్వం పదే పదే వల్లెవేస్తున్న వికసిత్ భారత్ ఇలాంటి వైఖరితో ఎలా సాధ్యమవుతుందో చెప్పాలి అన్నారు.ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు పెద్ద మొత్తంలో వరాలు ప్రకటించి, ఎన్నికలు లేని రాష్ట్రాల పట్ల వివక్ష చూపడం సరికాదు.దేశమంటే మట్టి కాదోయో దేశమంటే మనుషులోయ్ అంటూ ప్రసంగించిన నిర్మల సీతారామన్ దేశమంటే కొన్ని రాష్ట్రాలే అన్నట్లు బడ్జెట్ ప్రవేశ పెట్టడం బాధాకరం పది సంవత్సరాలనుండి ఇదే దోరణిని ప్రదర్శిస్తూ రాజకీయ అవసరాలు తీర్చుకుంటున్నది కేంద్ర ప్రభుత్వం.2024 ఆంధ్రప్రదేశ్ బడ్జెట్, 2025 ఢిల్లీ, బిహార్ రాష్ట్రాల కోసం బడ్జెట్ , 2026 యూపీ బడ్జెట్, 2027 గుజరాత్ బడ్జెట్ పెడుతారా,ఎప్పుడు యావత్ భారత్ బడ్జెట్ పెడతారని ప్రశ్నించారు. తెలంగాణ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు, 8 మంది ఎంపీలు ఉండి తెలంగాణ రాష్ట్రానికి ఏం సాధించారు ఆత్మ విమర్శ చేసుకోవాలి అన్నారు. తెలంగాణ ప్రజలతో బంధం లేదని బడ్జెట్ ద్వారా మరోసారి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిరూపించింది అన్నారు. కేంద్ర జీడీపీకి 5.1శాతం కాంట్రిబ్యూట్ చేస్తున్న తెలంగాణ మరోసారి మోస పోయిందని, ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం ట్రైబల్ యూనివర్సిటీకి ఇవ్వాల్సిన నిధులు కూడా ఇవ్వకపోవడం బాధాకరం, కేంద్రానికి మద్దతు పలికిన జనతాదళ్ (యూ) బీహార్లో వివిధ అభివృద్ధి పనులకు గతేడాది రూ. 26,000 కోట్ల సాయం, 2,400 మెగావాట్ల పవర్ ప్లాంట్, గయాలో




పారిశ్రామిక కారిడార్, నూతన విమానాశ్రయాలు, మెడికల్ కాలేజీలకు సాయం తదితరాలు పొందింది.ఎన్నికలు దగ్గర ఉన్నాయని ఇప్పటి బడ్జెట్ లో కూడా బిహార్ కు మరిన్ని వరాల జల్లు కురిపించారు.బిహార్ లో మఖాన బోర్డు ఏర్పాటు,మిథిలాంచల్ లో వెస్టర్న్ కోసి కెనాల్,ఐఐటీ పాట్నా విస్తరణ,బిహార్ లో గ్రీన్ ఫీల్ ఎయిర్ పోర్టు,ఫడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. 8 సీట్లు ఇచ్చి బీజేపిని గెలిపిస్తే




తెలంగాణ ప్రజలకు మొండి చెయ్యి ఇచ్చారని 8 మంది బిజేపీ ఎంపీలు, రాష్ట్రానికి ప్రత్యేకంగా 8 రూపాయలు కూడా అధికంగా సాధించిన దాఖలాలు లేవు అని అన్నారు తెలంగాణలో ప్రాజెక్టుల సంగతి ఏమిటి? పునర్విభజన చట్టం హామీల పరిస్థితి ఏమిటి దేశ ప్రయోజనాలు కాపాడటంలో బీజేపీ వైఫల్యం చెందిన విషయాన్ని దేశ ప్రజలు గమనించాలని, కేంద్ర ప్రభుత్వం కూడా ప్రజల ఆశలను అర్థం చేసుకొని బడ్జెట్ ను పున సమీక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ప్రజసంఘాల నాయకులు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఈసంపెల్లి బాబు, వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి భూక్య సమ్మయ్య, జిల్లా నాయకులు కోరబోయిన కుమారస్వామి, హన్మకొండ శ్రీధర్, పుచ్చాకాయల కృష్ణ రెడ్డి,గడ్డమీద బాల కృష్ణ, కంది కొండ రాజు, శ్రీనివాస్ రెడ్డి బుర్రి ఆంజనేయులు, పిండి రాములు, నర్సింహా రెడ్డి, సుధాకర్, ఎండీ ఫరిదా, వజ్జంతి విజయ, బిట్ర స్వప్న ఇప్ప సతీష్,సారయ్య,కార్తీక్ అనిల్ విలియం,నెహ్రూ, మల్లయ్య, పాల్గొన్నారు.

# స్టేషన్ ఘనపూర్ ప్రాంత ప్రజలకు అందుబాటులో కోర్టు ఏర్పాటు




స్టేషన్ ఘనపూర్,ఫిబ్రవరి1,మేజర్ న్యూస్(సూర్య):కోర్టు ఏర్పాటుతో ప్రజల న్యాయ సమస్యలు త్వరితగతిన పరిష్కారం అవుతాయని రాష్ట్ర హైకోర్టు జడ్జి, జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి సూరేపల్లి నంద అన్నారు.స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ కేంద్రంలో జూనియర్ సివిల్ జడ్జి, ప్రథమ శ్రేణి న్యాయస్థానం భవనాన్ని జిల్లా ప్రిన్సిపల్ జడ్జి, సెషన్స్ జడ్జి డి. రవీంద్ర శర్మ ఆధ్వర్యంలో రాష్ట్ర హైకోర్టు జడ్జి, జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి సూరేపల్లి నంద శనివారం సాయంత్రం ప్రారంభించారు. అలాగే నూతనంగా ఏర్పాటు చేసిన కోర్టులో పలు విభాగాల ఏర్పాట్లను ప్రారంభిస్తూ పర్యవేక్షించారు. అనంతరం కోర్టులో ఏర్పాటు చేసిన సభను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభి ంచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూఎంతోకాలంగా ఎదురు చూస్తున్న స్టేషన్ ఘనపూర్ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ ఎట్టకేలకు నెరవేరినట్లు అయిందని ఇది ప్రజల హక్కుగా భావించాలన్నారు. ఇకపై కేసులు జాప్యం లేకుండా త్వరితగతిన పరిష్కరింపబడతాయని పెండెన్సి కేసులను కూడా త్వరితగతిన పరిష్కరించాలని జడ్జిలకు సూచించారు. మధ్యవర్తిత్వం ద్వారా కేసులను సత్వరమే పరిష్కరించుకోవచ్చునని, బెయిల్ అన్నది తప్పనిసరి అని, జైల్ అనేది మినహాయింపు అనే దృక్పథంతో సుప్రీంకోర్టు, హై కోర్టులను సమన్వయంతో త్వరగా కేసులను పరిష్కరించే విధంగా ఆలోచిస్తున్నామ న్నారు. ప్రతి కేసుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని వేగవంతంగా న్యాయం అందించాలని అందుకు సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకొని జవాబు దారితనం పారదర్శకతతో ఆన్లైన్ ద్వారా పరిష్కారానికి డిజిటల్ విధానాన్ని వినియోగించుకోవా లన్నారు. తద్వారా సమయం వృధా కాదని ఆమె చెప్పారు. హనుమకొండ నుండి సుమారు 3 వేల కేసులు ఈ న్యాయస్థానం పరిష్కరించనున్నది అన్నారు. కక్షిదారులకు సొమ్ముతో పాటు సమయం వృధాకాకుండా కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకే కోర్టు భవనం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.జిల్లా ప్రిన్సిపల్ జడ్జి, సెషన్స్ జడ్జి డి. రవీంద్ర శర్మ



మాట్లాడుతూ2022, జూన్ 01వ తేదీ నుండి జనగామ జిల్లాలో జిల్లా కోర్టు సేవలు అందిస్తుండగా, మారుమూల ప్రజలకు కూడ అదేవిధంగా సకాలంలో సత్వరమే న్యాయ సేవలు అందించేలా సుమారు 35 కి.మీ. దూర ప్రాంత ప్రజల శ్రమ తగ్గించాలని, వారి సౌలభ్యం కోసం న్యాయస్థానం ఏర్పాటుకు కృషి చేసినట్లు తెలిపారు.అందుకు హై కోర్ట్ స్పందించి ప్రభుత్వం జి.ఓ.ఎమ్.ఎస్. నెం.60, తేదీ.5-10-2023 న స్టేషన్ ఘనపూర్ లో కోర్ట్ భవనం మంజూరు చేయడమే గాక జిల్లా కలెక్టర్ ఎస్సి బాలుర వసతి గృహం కేటాయించారని, భవన మరమ్మతులు కొరకు హై కోర్ట్ రూ.లు 6.50 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. జిల్లా న్యాయస్థానం 2 లక్షలు, పలువురు దాతల సహకారంతో అవసరాలకు తగినట్లుగా మరమ్మతులు చేపట్టామన్నారు. పూర్తైన భవనాన్ని ఆర్ ఓసి నెం63/2025 తేదీ.20.01.2025 న ఉత్తర్వులు జారీ చేయగా ప్రారంభించుకోవడం జరిగిందన్నారు . అదనపు జూనియర్ సివిల్ జడ్జి కె.సందీప ఇంచార్జ్ గా వ్యవహరించనున్నారని జిల్లా జడ్జి తెలిపారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ మాట్లాడుతూ స్టేషన్ ఘంపు డివిజన్ కేంద్రం మున్సిపాలిటీగా మారడం న్యాయస్థానం ఏర్పడటం అభివృద్ధికి సంకేతమన్నారు. ఈ ప్రాంతం అంచలంచలుగా దిన దినాభివృద్ధి చెందుతుందని న్యాయస్థానం ఏర్పాటుతో ప్రజల ఇబ్బందులు సమస్యలు తొలగిపోతాయని పేర్కొన్నారు.అనంతరం హైకోర్టు జడ్జి సూరేపల్లి నందను గజమాలతో శాలువాతో సన్మానించి మెమెంటో అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రిన్సిపల్ జడ్జి, జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్ర శర్మ ,జిల్లా న్యాయసేవ అధికారి సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్, సీనియర్ సివిల్ జడ్జి ఈ. సుచరిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జి. శశి , అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కె సందీప, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్, డిసిపి రాజమహేంద్ర నాయక్, తాహసిల్దార్ వెంకటే శ్వర్లు, ఎంపీడీవో విజయశ్రీ, బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చంద్ర ఋషి, స్టేషన్ ఘనపూర్ అడహ కమిటీ కన్వీనర్ కనకం రమేష్, తదితరులు పాల్గొన్నారు.






# పంచాయితీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ ,ఫిబ్రవరి 0 1, మేజర్ న్యూస్ సూర్య: పంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సర్పంచ్ ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల నిర్వహణ లో భాగంగా నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు ఎంపిఓ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పంచాయితీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి అని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రస్తుతం 317 గ్రామపంచాయతీలు 11 మండలాలు, 2754 వార్డులు, 2754 పోలింగ్ స్టేషన్స్ ఉన్నాయని తెలిపారు. 317 గ్రామపంచాయతీలకు జరగబోవుచున్న సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలలో మొత్తం పురుషుల ఓట్లు 1,88,047 కు గాను స్త్రీల ఓట్లు 1,95,067 , ఇతరులు 10 ఉన్నారని పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా సెన్సిటీవ్, హైపర్ సెన్సిటీవ్ పోలింగ్ స్టేషన్లపై ప్రత్యేక దృష్టి ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని, గతంలో జరిగిన పొరపాట్లను పునరావృత్తం కాకుండా చూసుకోవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా పథకాలపై ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం మాత్రమే సంబంధిత పథకాలకు అర్హులను ఎంపిక చేసి, సరైన నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో సప్లమెంటరీ ఓటర్ లిస్టు ప్రకారంగా ఫైనల్ ఓటర్ లిస్ట్ అనుసరించి మ్యాపింగ్ చేయవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశంలో జెడ్పి సీఈవో రాంరెడ్డి, డిపిఓ కల్పన, డి ఆర్ డి ఓ కౌసల్య దేవి, హౌసింగ్ పీడీ గణపతి మరియు సంబంధిత ఎంపీడీవో ఎస్ , ఎంపీవోలు సంబంధిత మండలాల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# నిర్దేశిత గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

## బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

## మ్యూజికల్ గార్డెన్ లో కొనసాగుతున్న పనుల పరిశీలన



వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరీ1 మేజర్ న్యూస్(సూర్య): నిర్దేశిత గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలని కుడా వైస్ ఛైర్మెన్/ బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. కుడా ఆధ్వర్యం లో కాకతీయ మ్యూజికల్ గార్డెన్ లో కొనసాగుతున్న పలు అభివృద్ధి పనులను వైస్ ఛైర్మెన్ శనివారం క్షేత్ర స్థాయి లో పరిశీలించి పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వైస్ ఛైర్మెన్ మాట్లాడుతూ గార్డెన్ లోని పిల్లల పార్క్ లో గతం లో ఏర్పాటు చేసిన పరికరాలు ఆట వస్తువులు దెబ్బతింటే వెంటనే వాటికి మరమత్తులు చేసి వినియోగం లోకి తేవాలని అన్నారు.క్యాంటీన్,ముందు భాగం లో గ్రీనరీ ఏర్పాటు చేయాలని, గార్డెన్ ప్రాంతం నుండి నాలా వెళుతున్నందున చెత్త చెదారం రాకుండా ఉండడానికి గార్డెన్ ముందు వైపు జాలీ ఏర్పాటు చేయాలని సూచించారు. నిర్మాణ సంబంధ అన్ని పనులు మార్చి చివరి లోగా పూర్తి చేయాలని అన్నారు.అనంతరం భద్రకాళి బండ్ యందు పూడికతీత (డిసిల్టింగ్) ప్రాంతాన్ని వైస్ ఛైర్మెన్ పరిశీలించారు.ఈ కార్యక్రమం లో కుడా సిపిఓ అజిత్ రెడ్డి,ఈ ఈ భీమ్ రావు తదితరులు పాల్గొన్నారు.



# మాదిగల యుద్ధభేరిని జయప్రదం చేయాలి



## ఐక్యపోరాటాలతోనే హక్కుల సాధన

### ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షుడు మనోజ్ కుమార్

వేలేరు ఫిబ్రవరి 01 సూర్య న్యూస్ : ఎంఆర్పిఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ నేతృత్వంలో అణగారిన వర్గాలైన బడుగుబలహీన వర్గాలకు న్యాయం జరిగిందని ఎంఆర్పిఎస్ వేలేరు మండల అధ్యక్షుడు మనోజ్ కుమార్ అన్నారు. శనివారం వేలేరు మండలకేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద ఎంఎస్పి వేలేరు మండల అధ్యక్షుడు కనుకం రాజయ్య ఆధ్వర్యంలో లక్షడప్పులు, వేల గొంతుకలు పోస్టరు ఆవిష్కరణలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అథిధిగా హాజరై మాట్లాడారు. ఎంఆర్పిఎస్ ఆవిర్భవించి దాదాపుగా 30 సంవత్సరాల కాలంలో ఎంతో మంది అణగారిన బడుగుబలహీన వర్గాలకు ఆరోగ్యశ్రీ,ఒంటరి మహిళలకు, వితంతువులకు, వికలాంగకులకు పెన్షన్ సౌకర్యం వస్తుందంటే కేవలం మంద కృష్ణ మాదిగ 30 సంవత్సరాల సుధీర్ఘ పోరాటాలతోనే పోరాటాలతోనే సాధ్యమైందని గుర్తు చేశారు.నేడు మాదిగ, మాదిగ ఉపకులాల వర్గీకరణకు సుప్రీం కోర్టు అంగీకరించిన సంధర్భంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే దేశంలో ఎవ్వరూ వర్గీకరణ చేయకముందే ఎస్సీ వర్గీకరణ చేస్తానని చెప్పి వర్గీకరణ చేయకుండా మాలలకు అనుగుణంగా వ్యవహరిస్తూ కాలయాపన చేస్తున్న సంధర్భంగా ఈనెల ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరిగే లక్ష డప్పులు, వేల గొంతుకల మహాయుద్ధభేరిని విజవంతం చేయాలని కోరారు.

కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షుడు మనోజ్ కుమార్,ఎంఎస్పి మండల అధ్యక్షుడు కనుకం రాజయ్య, బట్టు ధర్మేందర్, కనుకం సాంబరాజు, హరీష్, జోగు మల్లయ్య, డిలీష్, బుజేందర్, రాజయ్య, రాకేష్, కొండయ్య,నవీన్, మోతె మనోజ్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు భీమా చెక్కు అందజేత




గీసుగొండ ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని మనుగొండ గ్రామానికి చెందిన రైతు కునమల్ల రాజు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబానికి రైతుబీమా ద్వారా మంజూరైన రూ.5లక్షల చెక్కును శనివారం గీసుగొండ మండల వ్యవసాయ అధికారి పి.హరిప్రసాద్ బాబు అందచేశారు.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ఏఈఓ పాల్గొన్నారు.

## చెల్పూర్ లో ఘనంగా శ్రీ భక్త మార్కండేయ జయంతి



గణపురం రూరల్, ఫిబ్రవరి 01 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని చెల్పూర్ శ్రీ మార్కండేయ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు దుంప నర్సయ్య ఆధ్వర్యంలో శనివారం శ్రీ భక్త మార్కండేయ జయంతి వేడుకలు పద్మశాలి సంఘ భవన ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి కొత్త వెంకటేశ్వర్లు సాంబమూర్తి దేవాలయం చైర్మన్ రామదాసు ప్రభాకర్ వర్తక సంఘం అధ్యక్షులుపుట్టపాక కిరణ్ ఉపాధ్యక్షులు ముదురుకోళ్ల రమేష్ అందె.రమేష్ బూర ప్రవీణ్.దుంప రమేష్.సామల సుధాకర్. దుంప. రాజు.దుంప. రాజమొగిలి. మండల,సంతోష్ శేలిమల. రాజేందర్. మాచర్ల వెంకటేష్ బూరమల్లికార్జున్ సామల చంద్రయ్య మోత్కూరి రవి మోత్కూరి తిరుపతి,దుంప గణేష్ కూరపాటి బిక్షపతి మాచర్ల నాగరాజు దుంప నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భక్త మార్కండేయ జయంతి వేడుకలు



జఫర్ గడ్, ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలో శనివారం పద్మశాలి కులస్తుల ఇష్ట దైవమైన శ్రీ భక్త మార్కండేయ జయంతి వేడుకలు మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. స్థానిక పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో భాగంగా పద్మశాలీ భవన్ లో శ్రీ భక్త మార్కండేయ చిత్ర పటానికి సంఘం ప్రతినిధులు, పద్మశాలి కులస్తులు పూలమాలలు వేసి భక్తి శ్రద్ధలతో పూజలు జరిపారు. పిల్లాపాపలతో మము సల్లంగా చూడాలని, ప్రజలంతా సుభిక్షంగా జీవించేలా కరుణించాలని వేడుకున్నారు. అనంతరాా పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి, అనుబంధ సంఘాల జిల్లా, మండల ప్రతినిధులు బైరి వెంకటేశ్వర్లు, కన్న సోమశేఖర్, ఈరబత్తిని అంజయ్య, బైరి శ్రీనివాస్, మేక నరసయ్య, రవి,సోమశేఖర్, ఉపేందర్, ఆంజనేయులు, కృష్ణ, అంజయ్య, సత్యనారాయణ, మంగళంపల్లి వెంకటేశ్వర్లు, కోమటి దామోదర్, పాము నరసింహారాములు, ఈరబత్తిని విజయ్ కుమార్, బాలాజీ, దుస లక్ష్మణ్, ఈగ గణేష్, చింతల రమేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## నాటు సారాయిని తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

### ఎక్సైజ్ సీఐ భాస్కరరావు



స్టేషన్ ఘనపూర్, (చిల్పూర్) ఫిబ్రవరి1,మేజర్ న్యూస్ (సూర్య): అక్రమంగా నాటుసారాయిని తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసి ద్విచక్ర వాహనాన్ని,సారా యిని సీజ్ చేయడం జరిగిందని ఎక్సైజ్ సీఐ భాస్కరరావు శనివారం తెలిపారు.సీఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.తనిఖీలో బాగంగా జనగామ జిల్లా చిల్పూర్ మండలం కొండాపూర్ గ్రామ శివారున రూట్ వాచ్ నిర్వహిస్తుండగా ఎర్రకుంట తండాకు చెందిన గుగులోతు నరేష్ అనే వ్యక్తిని ద్విచక్ర వాహనంలో 6 లీటర్ల నాటు సారాయిని తరలిస్తుండగా అరెస్టు చేసి ద్విచక్ర వాహనాన్ని,నాటుసారాయిని సీజ్ చేయడం జరిగిందన్నారు. ఎవరైనానాటు సారాయి రవాణా చేస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుందని సీఐ హెచ్చరించారు ఈ తనిఖీల్లో ఎస్సై సుధా మాధురి,సిబ్బంది రాజేష్ బహుద్దూర్,వి సోమేశ్వర్,ఏ. శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులు కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు

### ఐడిబిఐ బ్యాంక్ డీజీఎంరాహుల్ కె




గణపురం రూరల్ ఫిబ్రవరి 01 మేజర్ న్యూస్ సూర్య: విద్యార్థులు కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఐడిబిఐ బ్యాంక్ డీజీఎంరాహుల్ కె అన్నారు. శనివారం మండలంలోని చెల్పూర్ ఉన్నత పాఠశాలలో ఐడిబిఐ బ్యాంక్ సిఎస్ఆర్ నిధులతో ఫర్నిచర్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చెల్పూర్ హై స్కూల్ లో విద్యార్థులకు స్టడీ చేర్స్, ప్యాడ్స్, ఆఫీస్ చేర్స్, టేబుల్స్ పంపిణీ చేశారు. అశోక్ సార్ అధ్యక్షన ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు. భూపాలపల్లి మేనేజర్ జాటోత్. భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థులందరు బాగా చదివి ఉన్నత స్థానాలకువెళ్లి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, చదివిన స్కూల్ కు పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఎంఈఓ ఊరుగొండ ఉప్పలయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్ బ్యాంక్ సిబ్బంది గట్టు శివశంకర్ గౌడ్, శరత్ పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



# జిల్లా విద్యశాఖాధికారి నీ సస్పెండ్ చేయాలి

**జిల్లా రవాణా అధికారి పై చర్యలు తీసుకోవాలి**

**జిల్లా సహాయ కార్యదర్శి యాకన్న రాథోడ్**

జఫర్ గడ్, ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్ సూర్య: జనగామ జిల్లా విద్యాశాఖ అధికారి నీ సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి యాకన్న రాథోడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా మండల కమిటీ ఆధ్వర్యంలో మోడల్ స్కూల్ లో ఏర్పాటు చేసిన సమావేశానికి మండల కార్యదర్శి సిరికొండ అర్జున్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా యాకన్న రాథోడ్ పాల్గొని మాట్లాడుతూ గత రెండు నెలలు క్రితం దేవరుప్పుల మండలంలోని బాలయేసు స్కూల్ పై డీఈవో గారు కి ఫిర్యాదు చేస్తే కనీసం విచారణ కూడా జరపకుండా బాలాయేసు స్కూల్ యాజమాన్యంకి తొత్తుగా వ్యవహరిస్తు చర్యలు తీసుకోకుండా బాలయేశు స్కూల్ యాజమాన్యం తో కున్నుక్కు అయ్యారని అన్నారు. వీధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నా డిఇఓని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

బాలయేసు పాఠశాల ప్రభుత్వ నిభందానాలకు వ్యతి రేఖంగా, విద్యాహక్కు చట్టానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తుంది అని అన్నారు, అదే విధంగా అనుభవం లేని డ్రైవర్స్ తో బస్సులను నడుపుతున్నారని డిటిఓ కి కూడా ఇచ్చిన ఫిర్యాదు పై విచారణ జరపకుండా తన ఇష్టానసారంగా విచారణ జరిపి అవగాహన కలిపించినం అని చేతులు దుల్పుకున్నరు అని అన్నారు.. శిక్షణ లేని డ్రైవింగ్ లైసెన్స్ లేని డ్రైవర్లతో 100 మంది విద్యార్థులను బస్సులలో కిక్కిరిసి తరలిస్తుండగా ప్రమాదాలు జరిగినప్పుడు ఎవరు బాధ్యత వహించాలి అని ప్రశ్నించారు విద్యార్థుల తల్లదండ్రుల నుండి ఇష్టాను సారంగా ఫీజులు వసూలు చేస్తున్నారు జివో నంబర్ 1 విద్యా హక్కు చట్టం ప్రకారం ఫీజులు వసూలు చేయాలని నిభందనలు ఉన్న కూడా చట్టాన్ని ఉల్లంఘిస్తూన్నారు అన్నారు స్కూల్ యాజమాన్యం నిర్లక్యం వలన రెండు నెలల క్రితం పేద విద్యార్థి బస్సు కింద పడి చనిపోతే రాజకీయ నాయకుల అండదండలతో రాజీ చేసుకున్నారు అన్నారు అదే విధంగా స్కూల్ లో అనేక సమస్యలు ఉన్న కూడా జిల్లా విద్యశాఖాధికారుల్ని మాయ మాటలు చెప్పి తనకు అనుకూలంగా చేసుకుంటున్నారు అన్నారు రెండు నెలల నుండి జిల్లా విద్యాశాఖ అధికారులు కనీసం విచారణ జరపకుండా స్కూల్ యాజమాన్యం కు సానుకూలంగా ఉండటం ఏమిటని ప్రశ్నించారు జిల్లా అదనపు కలక్టర్, జిల్లా కలక్టర్ గతంలో విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని కోరిన ఇప్పటికీ నివేదిక ఇవ్వకపోవడం పై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి అని అన్నారు వెంటనే జిల్లా కలక్టర్ విచారణ జరిపి డీఈఓ ను సస్పెండ్ చేయాలని, అలాగే డి టి ఓ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు శ్రీకాంత్, హరీష్ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.




# ఆర్టీఐ మాజీ కమిషనర్ శంకర్ నాయక్, కుటుంబసభ్యుల జులూం

**- లోన్ స్టేట్ మెంట్ ఇవ్వలేదంటూ**

**మేనేజర్, ఫీల్డ్అసిస్టెంట్స్ భౌతిక దాడి**

**- పోలీసులకు ఫిర్యాదు చేసిన బ్యాంకు సిబ్బంది**

మరిపెడ,ఫిబ్రవరి 01,మేజర్ న్యూస్(సూర్య):లోన్ తాలూకు స్టేట్ మెంట్ ఇవ్వటం ఆలస్యమైందని ఆవేశంతో ఆర్టీఐ మాజీ కమిషనర్ శంకర్ నాయక్,అతడి కుటుంబసభ్యులు తమపై భౌతిక దాడి చేసినట్లు శనివారం మరిపెడ ఎస్బీఐ బ్యాంకు సిబ్బంది పోలీసులకు ఫిర్యాదు చేశారు.బ్యాంకు సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. మాజీ ఆర్టీఐ కమిషనర్ గుగులోతు శంకర్ నాయక్ సోదరుడు రాజు ఆయన తల్లి సాలి గ్యారంటర్ గా 2020లో పీఎంఈజీలో లోన్ తీసుకోవటం జరిగింది. అనంతరం నెలలు గడుస్తున్నా వాయిదాలు





కట్టకుండా ఉండటంతో వారి అమ్మ గ్యారంటర్ అకౌంట్ నుంచి 2022లో సుమారు రూ.20లక్షలు బ్యాంకు జమ చేసుకుని లోన్ క్లోజ్ చేశారు. అయితే గత పది రోజులుగా క్లోజ్ అయిన లోన్ పాత స్టేట్ మెంట్ కావాలి ఆర్టీఐ మాజీ కమిషనర్ శంకర్ నాయక్ బ్యాంకు మేనేజర్ ను అడుగుతుండగా,మేనేజర్ సదరు పర్సన్ లేదా గ్యారంటర్ కు మాత్రమే స్టేట్ మెంట్ ఇవ్వటం జరుగుతుందని, అదర్ పర్సన్ కు ఇవ్వటం జరగదని సమాధానమిస్తూ వస్తున్నారు.ఈ క్రమంలోనే శనివారం సాయంత్రం కూడా ఆర్టీఐ మాజీ కమిషనర్ తల్లి, భార్యతో కలిసి వచ్చి మళ్లీ స్టేట్ మెంట్ ఇవ్వాలని ఘర్షణకు దిగారు.మేనేజర్ ససేమిరా అనటంతో ఆగ్రహించి ఒక్కసారిగా మేనేజర్,ఫీల్ ఆఫీసర్లపై శంకర్ నాయక్ భార్య భౌతిక దాడి చేసినట్లు బ్యాంకు సిబ్బంది తెలిపారు. అనంతరం పోలీసులు స్టేషన్ తీసుకెళ్తుండగా అక్కడి నుంచి పరారయ్యాడు.ఈ మేరకు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

# గిరిజనఆశ్రమపాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన తాసిల్దార్ గిరిబాబు



వెంకటాపూర్(రామప్ప) ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని రామంజపూర్ గిరిజన ఆశ్రమం పాఠశాలను స్థానిక తహసిల్దార్ గిరిబాబు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థుల చదువులగూర్చి అలాగే విద్యార్థులకు పెట్టే భోజనాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేయాలని ఆయన తెలిపారు. ఆశ్రమ పాఠశాలలో చదివే విద్యార్థులు నిరుపేద కుటుంబాల నుంచి వచ్చిన వారని వారికి ఉత్తమ బోధన జరిపి మంచి భవిష్యత్తు అందజేయాలని ఆయన తెలిపారు. అనంతరం హాస్టల్ విద్యార్థులకు పెడుతున్న భోజన పరిశీలన నిమిత్తం విద్యార్థులతో కలిసి ఎమ్మార్వో భోజనం చేశారు.



# శాసన మండలి ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**ఎన్నికల ప్రవర్తన నియమ వాళ్ళని పకడ్బందీగా అమలు చేయాలి**

**ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ**

**ఎమ్మెల్సీ ఎన్నికల పై జిల్లా కలెక్టర్ లతో**

**వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన సీఈఓ**

ములుగు, సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 1 (మేజర్ న్యూస్): శాసనమండలి సభ్యుల ఎన్నికలు సజావుగా జరిగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర.టి.ఎస్. అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి తో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఉమ్మడి కరీంనగర్ , నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ పట్టభద్రులు, టీచర్స్ శాసన మండలి సభ్యుల స్థానానికి , ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయుల స్థానానికి ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికలు జరిగే జిల్లాల వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలు చేయాలని, 24 గంటలు , 48 గంటలు, 72 గంటలలో తీసుకోవాల్సిన చర్యల పై రిపోర్ట్ అందించాలని అన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగులు, గోడ రాతలు, జెండాలు, ప్రకటనలు తొలగించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని అన్నారు. శాసనమండలి ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఫిబ్రవరి 3న విడుదల చేయడం జరుగుతుందని , ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ, ఫిబ్రవరి 11న స్క్రూటినీ, ఫిబ్రవరి 13 లోపు ఉపసంహరణ గడువు ఉంటుందని, ఫిబ్రవరి 27న పోలింగ్ జరుగుతుందని, మార్చి 3న ఫలితాలు ఉంటాయని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి తుది ఓటర్ల జాబితా తయారు చేయాలని, పెండింగ్ లో ఉన్న టీచర్స్, పట్టభద్రుల ఓటరు దరఖాస్తులను పరిశీలించి ఫిబ్రవరి 7లోపు పరిష్కరించాలని సీఈఓ అధికారులకు ఆదేశించారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి జిల్లాలో ఎంసిఎంసి కమిటీలను వెంటనే ఏర్పాటు చేసి పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మీడియాలలో వచ్చే ప్రసారాలను పరిశీలించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు కట్టుదిట్టంగా జరగాలని, ఎక్కడా ఎటువంటి అలసత్వం ఉండటానికి వీలు లేదని అన్నారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడ అవసరమైన వసతులు కల్పించాలని, ఫిబ్రవరి 27న ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అవసరమైన




ఏర్పాట్లు చేసే సన్నద్ధంగా ఉండాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ సమయంలో ప్రచారానికి అవసరమైన అనుమతులను నిబంధనలను ప్రకారం జారీ చేయాలని అన్నారు. ఎన్నికల సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించేందుకు మాస్టర్ ట్రైనర్లను గుర్తించాలని తెలిపారు. బ్యాలెట్ డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్లకు అనువైన ప్రదేశాలను ఎంపిక చేయాలని, ఎన్ని జంబో బ్యాలెట్, నార్మల్ బ్యాలెట్ బాక్సులు ఉన్నాయో సరి చూసుకోవాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం కు ప్రిసైడింగ్ అధికారి, ముగ్గురు పోలింగ్ అధికారులు ఉండే విధంగా సిబ్బందిని గుర్తించాలని అన్నారు. శాసన మండలి సభ్యుల ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయలేని మారుమూల ప్రాంతాల్లో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించ వచ్చని అన్నారు. ఎన్నికలు విధులు నిర్వహించే సిబ్బందికి సర్టిఫికెట్లు జారీ చేసి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అకౌంటింగ్ బృందాలు, ఎంసిసి బృందాలు, ఫ్లైయింగ్ స్క్వాడ్, వీ.ఎస్.టి, వీ.వి.టి మొదలగు బృందాలను వెంటనే ఏర్పాటు చేయాలని తెలిపారు. పట్టభద్రులు, ఉపాధ్యాయుల కలిపి 1000 దాటని చోట కామన్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని అన్నారు. ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ ప్రక్రియ పక్కాగా నిర్వహించాలని, ఉమ్మడి కరీంనగర్, అదిలాబాద్, మెదక్, నిజామాబాద్ జిల్లాల పట్టభద్రులు టీచర్స్ స్థానాలకు సంబంధించిన నామినేషన్ కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లో, ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ టీచర్స్ స్థానానికి సంబంధించిన నామినేషన్ నల్గొండ కలెక్టరేట్లో స్వీకరించడం జరుగుతుందని, దీనికి అనుగుణంగా అక్కడ అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ, ములుగు జిల్లాలో ఉపాధ్యాయులకు సంబంధించి 09 మండలాల పరిధిలో 625 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళికు సంబంధించిన నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారి వెంకటేష్, ఎలక్షన్ సెల్ పర్యవేక్షకులు సలీమ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## నూతన సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన మాజీ సర్పంచ్ విజయపురి మల్లికార్జున్



వేలేరు ఫిబ్రవరి 01 సూర్య న్యూస్ :వేలేరు గ్రామానికి చెందిన 8వ వార్డుకు స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఎస్ డి ఎఫ్ నిధులనుండి 5 లక్షల రూపాయల సీసీ రోడ్డు పనులకు మంజూరు చేయగా ఆ పనులను వేలేరు మండల మాజీ సర్పంచ్ విజయపురి మల్లికార్జున్ టెంకాయ కొట్టి పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో వరంగల్ ఏనుమాములు మార్కెట్ డైరెక్టర్ మండల పార్టీ అధ్యక్షులు కత్తి సంపత్ మండల సామాన్వయ కమిటీ సభ్యులు మురవత్ లక్ష్మణ్ నాయక్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అత్తెన రాజేందర్ నియోజకవర్గ కార్యదర్శి తూముల ప్రశాంత్,సీనియర్ నాయకులు సుదర్శన్ , పిండి బిక్షపతి,దుర్గరాజు,కనకరాజు,వెంకన్న, రవి, శ్రవణ్, పాషా, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీలు ఎన్నికల నియమావళినీ పాటించాలి

**హన్మకొండ అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి**

హనుమకొండ ప్రతినిధి ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్ సూర్య: అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తన నియమావళినీ పకడ్బందీగా అమలు చేయుటకు సహకరించాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి కోరారు. శనివారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో జరిగిన సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రాబోవు శాసనమండలి వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయుల నియోజక వర్గానికి జరుగుతున్న ఎన్నికలలో పూర్తి సహకారం అందించాలని కోరారు. ఫిబ్రవరి 27 తేదీన జరగనున్న ఉపాధ్యాయ నియోజకవర్గ ఎన్నికలలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలు ఏమైనా ఉంటే వాటిని కేంద్ర ఎన్నికల సంఘానికి పంపించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో రాజకీయ పార్టీలప్రతినిధులకు పోలింగ్ కేంద్రాల జాబితాను, కేంద్ర ఎన్నికల సంఘం జారీ చేసిన ఎన్నికల ప్రవర్తన నియమావలిని రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేశారు. ఈ పోలింగ్ కేంద్రాల జాబితాను రాజకీయ పార్టీల ప్రతినిధులు ఏకగ్రీవంగా ఆమోదించారు.ఈ సమావేశంలో ఆర్డీవోలు రమేష్ రాథోడ్, కే నారాయణ భారత జాతీయ కాంగ్రెస్ నుంచి ఇ.వి.శ్రీనివాసరావు, టిడిపి నుంచి కే. శ్యాంసుందర్, వైఎస్ఆర్సిపి నుంచి రజినీకాంత్, సిపిఐ (ఎం) నుంచి ప్రభాకర్ రెడ్డి, టిఆర్ఎస్ నుంచి ప్రవీణ్ కుమార్, బీఎస్పీ నుంచి ఎం.మణి, బిజెపి నుంచి నర్మెట్ట శ్రీనివాసరావు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

## బీహార్ ఎన్నికల్లో రాజకీయ లబ్ధి కోసమే కేంద్ర బడ్జెట్

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



భూపాలపల్లి, సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 01 మేజర్ న్యూస్: పార్లమెంట్ లో ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని, బీజేపీ బీహార్ లో ఎన్నికల కోసమే బడ్జెట్ కేటాయింపులు చేసినట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు₹ ఎద్దేవా చేశారు. శనివారం సాయంత్రం భూపాలపల్లి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుండి వీడియోను మీడియాకు విడుదల చేశారు. తెలుగు మహిళా అయిన నిర్మలా సీతరామన్ కేంద్రంలో వరుసగా 8వ సారి బడ్జెట్ ప్రవేశ పెట్టిందని, తెలుగు వారి కోడలు అయి ఉండి కూడా నిర్మలమ్మ తెలంగాణపై ప్రేమ చూపలేదని అన్నారు. తెలంగాణకు ఎన్నికల సమయంలో ప్రధాని, బీజేపీ నాయకులు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు.ముఖ్యంగా రైల్వే ప్రాజెక్టులు, విభజన హామీలు, పాలమూరు రంగారెడ్డి నీటి పారుదల ప్రాజెక్టు జాతీయ హోదా, బయ్యారం కోచ్ ఫ్యాక్టరీ, ఐఐఎం లాంటి అనేక ప్రాజెక్టులు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో ఉందని బీజేపీ వివక్ష చూపడం సరికాదన్నారు.

# ఆపరేషన్ స్మైల్ ద్వారా 161 చిన్నారులకు విముక్తి

## వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



హన్మకొండ ప్రతినిధి ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్ సూర్య:ఆపరేషన్ స్మైల్ ద్వారా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ ప్రాంతాల్లో పనులు చేస్తున్న 161 చిన్నరులకు విముక్తి కలిగించినట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. గత నెల జనవరి మొదటి తారీఖు నుండి నెలాకరు వరకు కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీసులు బాలల సంరక్షణ విభాగం, చైల్ లైన్, కార్మిక శాఖతో కలిసి ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని హనుమకొండ, వరంగల్, జనగామ జిల్లాల్లో వివిధ ప్రాంతాల్లో సంయుక్తంగా నిర్వహించిన తనిఖీల్లో బాల కార్మికులు, బడి మానేసిన 161 మంది బాలబాలికలను గుర్తించి వారిని బాలల సంరక్షణ గృహానికి తరలించడం జరిగింది.ఇందులో 137 మంది బాలలు, 24మంది బాలికలు వున్నారు. బాలల సంరక్షణ గృహానికి తరలించిన వారిలో తెలంగాణకు చెందిన 92, ఇతర రాష్ట్రాలకు 69మంది చిన్నారులు ఉన్నట్లుగా గుర్తించడం జరిగింది. ఈ తనిఖీల్లో చిన్నారులచే పనులు చేయించుకుంటున్నా ఏడుగురు షాపు యజమానులపై కేసులు నమోదు కాబడ్డాయి. అలాగే ఈ తనిఖీల్లో ఉత్తరప్రదేశ్ చెందిన బాలికను దర్పణ్ యాప్ ద్వారా గుర్తించి బాలికను తల్లిదండ్రులకు అప్పగించదమైనదని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ తనిఖీలు కొనసాగుతాయని. ఎవరైనా చిన్నారులతో వెట్టి చాకిరీ చేయించుకునే యాజమానుల పట్ల కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై బాలల న్యాయ చట్టం అనుసరించి చిన్నారులను పనిలో పెట్టుకున్న యాజమాన్యంకు రెండు సంవత్సరాల జైలు శిక్ష, 50వేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ హెచ్చరించారు.

# వచ్చే విద్యా సంవత్సరంలో జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం

## భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

## జూనియర్ కాలేజీలో మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన పథకం




భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 01 మేజర్ న్యూస్:వచ్చే విద్యా సంవత్సరంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం ఏర్పాటు చేసేందుకు ప్రజా ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనాన్ని మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా ప్ర ఎమ్మెల్యే జీఎస్సార్ ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రజా ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఉన్నత పాఠశాల స్థాయి వరకు విద్యార్థులకు మధ్యాహ్న భోజనం తిని సాయంత్రం తరగతులకు హాజరయ్యేవారని, ఇంటర్ విద్యార్థుల విషయానికి వచ్చేసరికి మధ్యాహ్న భోజనం అందకపోవడంతో విద్యార్థులు పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ఆలోచన చేసి విద్యార్థుల కోసం మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. కాగా, ఈరోజు నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు పూర్తి అయ్యేంతవరకు జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే అన్నారు. అదేవిధంగా, భూపాలపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మౌలిక వసతులను ఏర్పాటు చేసిన విషయాన్ని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఈ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఎక్కువగా గ్రామీణ ప్రాంతల నుండి ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు విద్యను అభ్యసించడానికి వస్తున్నారని అన్నారు. జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పెరుమాండ్ల తిరుపతి గౌడ్ కు ఎమ్మెల్యే శాలువా కప్పి అభినందించారు. అనంతరం విద్యార్థులకు ఎమ్మెల్యే స్వయంగా మధ్యాహ్న భోజనాన్ని వడ్డించి, అక్కడే విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.





## ఘనంగా భక్త మార్కండేయ జయంతి





మహబూబాబాద్ టౌన్, ఫిబ్రవరి 01, మేజర్ న్యూస్(సూర్య):శ్రీ భక్త మార్కండేయ జయంతి సందర్భంగా స్థానిక పాత బజార్ లో గల భక్త మార్కండేయ శివాలయంలో జయంతి ఉత్సవాలలో భాగంగా అర్చనలు, అభిషేకాలు మరియు వ్యాఘ్ర పతాక ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైర్మన్ కైరం కొండ వీరన్న,కోశాధికారి వడ్డేపల్లి రాజేందర్ మరియు పద్మశాలి ప్రముఖులు గద్దె రవి, కోమాకుల రాజేశ్వరరావు, అనుమాల వెంకటేశ్వర్లు, ముల్క కృష్ణమూర్తి, కస్తూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు

## 'లక్ష డప్పులు.. వేల గొంతులు' ప్రదర్శనను విజయవంతం చేయాలి

### పోస్టర్ ఆవిష్కరించిన దళిత, ప్రజా సంఘాల నాయకులు



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 01(మేజర్ న్యూస్ సూర్య):ఎస్సీ వర్గీకరణ అమలు చేసే అధికారం రాష్ట్రాలకు ఉందని సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పును వెంటనే అమలు చేయాలని కోరుతూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఈ నెల 7 న హైదరాబాదులో జరిగే 'లక్ష డప్పులు.. వేల గొంతులు' మాదిగల భారీ ప్రదర్శనకు మాదిగ ఉప కులాలు తరలిరావాలని దళిత, ప్రజా సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ భవన్ వద్ద గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఫిబ్రవరి 7 నాడు జరిగే లక్ష డప్పులు.. వేల గొంతులు మహా ప్రదర్శనను భీమదేవరపల్లి మండలం నుంచి వేలాదిగా డప్పులతో బయల్దేరి విజయవంతం చెయ్యాలని పిలుపునివ్వడం జరిగిందన్నారు. సుప్రీంకోర్టు తీర్పుతో మాదిగల ఆకాంక్ష ఫలించిందని భావించామని, అయితే కొందరు స్వార్థపరులు బహిరంగంగా వ్యతిరేకించడం సరైనది కాదన్నారు. ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకించే దుష్టశక్తుల గుండెల్లో మాదిగ డప్పుల మోతలతో ఉక్కిరిబిక్కిరి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మాడుగుల ఈశ్వరయ్య, మాడుగుల అశోక్, ఎల్తూరి ప్రేమ్ రాజ్, మాడుగుల గోపి, మాడుగుల స్వామి, కండె సుధాకర్, పోగుల శ్రీకాంత్, మాడుగుల తిరుపతి, కండె రమేష్, మాడుగుల కమల్, గొర్రె సదానందం, శంకర్, సుభాష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# చీకటాయపాలెం గ్రామం నుండి స్వామి దేవరపెట్టే మహాయాత్ర



హాజరైన పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి

తొర్రూర్ ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్ (సూర్య)సూర్యాపేట జిల్లా లో జరిగే పెద్దగట్టు జాతర సందర్భంగా, చీకటాయపాలెం గ్రామంలోశ్రీ శ్రీ శ్రీ లింగమంతుల స్వామి దేవరపెట్టె మహాయాత్రలో పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొని దేవరపెట్టెను తరలించే మహాయాత్రలో భక్తులతో కలిసి పూజా నిర్వహించారు. శనివారం ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ దేవరపెట్టె మా నియోజకవర్గం నుండి పోవడం చాలా సంతోషంగా ఉంది అని ఆమె పేర్కొన్నారు. దేవరపెట్టే మహాయాత్రను విజయవంతంగా నిర్వహించేందుకు ఆలయ యాదవ్ కుల నిర్వాహకుల కృషిని ప్రశంసించారు. అలాగే, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, భక్తి శ్రద్ధలతో జాతరను నిర్వహించడం ఆనందకరమని తెలిపారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను, సాంప్రదాయాలను నిలుపుకోవడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆమె అభిప్రాయపడ్డారు.

దేవరపెట్టె లేదా బైకానిపెట్టె అనగా, పంచలోహాలతో తయారుచేసిన 33 విగ్రహాలను కలిగిన పూజా సామగ్రి. ఈ విగ్రహాలు భాగవత పంచవీరులు అయిన బాలదేవ, సంకర్షణ, వాసుదేవ, కృష్ణ, ప్రద్యుమ్న, సాంబలను సూచిస్తాయి ఆమె అన్నారు. ఈ దేవరపెట్టెను గుడారంలో ఉంచి పూజలు నిర్వహించడం పెద్దగట్టు జాతరలో ముఖ్యమైన భాగం అని ఆమె గుర్తు చేశారు...పెద్దగట్టు జాతరలో భాగంగా, దేవరపెట్టెను వివిధ గ్రామాల నుండి మహాయాత్రగా తరలించడం ఆనవాయితీగా ఈ ప్రాంతంలో ఉండడం శుభ సూచికమన్నారు. ఈ యాత్రలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించాలని ఆమె కోరారు. దేవరపెట్టె మహాయాత్ర ఈ ప్రాంతంలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది అని అన్నారు. ఈ మహాయాత్ర లో భక్తులు, నాయకులు, స్థానిక ప్రజలు జాతరను విజయవంతం చేయడానికి తమ సహకారం అందించడం మన సాంకృతి సాంప్రదాయాలను గౌరవించడం భావితరాలకు అందించడానికి ఐక్యమత్యానికి నాంది అన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో, సాంప్రదాయాలను నిలుపుకోవడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఝాన్సీ రాజేందర్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగాన్ని విస్మరించడం సిగ్గుచేటు

### -30 శాతం నిధులు కేటాయించాలి
### -కార్పొరేట్ సంస్థలకు కేంద్ర ప్రభుత్వ వత్తాసు
### -ఎస్ ఎఫ్ ఐ మహబూబాబాద్ జిల్లా కో-కన్వీనర్ గంధసిరి జ్యోతిబసు

కురవి పిబ్రవరి 1,మేజర్ న్యూస్ (సూర్య)పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో విద్యారంగానికి 30% శాతం నిధులు కేటాయించాలని ఎస్ఎఫ్ఐ ఎస్ ఎఫ్ ఐ మహబూబాబాద్ జిల్లా కో-కన్వీనర్ గంధసిరి జ్యోతిబసు బీజేపీ నేత్రుత్వ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . శనివారం కురవి మండల కమిటీ ఆధ్వర్యంలోమండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో కేంద్ర ప్రభుత్వ వైఖరి పై నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గంధసిరి జ్యోతిబసు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వానికి పెట్టుబడిదారుల మీద ఉన్నటువంటి సానుభూతి విద్యార్థుల మీద లేకుండాపోయిందని ఎద్దేవా చేశారు. విద్యార్థులు దేశవ్యాప్తంగా తీవ్ర ఇబ్బందులు పడుతుంటే సరైనటువంటి నిధులు కేటాయించకుండా విద్యారంగాన్ని విస్మరించడం సిగ్గుచేటని ఆయన అన్నారు. దేశం లో విద్యార్థులకు సరైనటువంటి ప్రాధాన్యత ఇవ్వకుండా కార్పొరేట్ సంస్థలకు వత్తాసుపలుకుతున్నారని ఆయన అన్నారు. వసతిగృహాలలో నాణ్యమైన భోజనం దొరికే పరిస్థితి లేదని ఆర్థిక నిధులలో కేవలం 6% కేంద్ర



రాష్ట్ర ప్రభుత్వాలు విద్యాశాఖకు కేటాయించి తీరని అన్యాయం చేస్తున్నాయన్నారు. చదువుకునే వారిని విద్యకు దూరం చేసే కుట్రని చేస్తున్నాయని మండిపడ్డారు.విద్యాశాఖకు కనీసం 30% నిధులను కేటాయించకపోతే ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా దేశవ్యాప్తంగా దశలవారీగా రాజీలేని పోరాటాలు చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచే వరకు ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కోరమండల కార్యదర్శి కొలిపక వీరేందర్, నాయకులు వినయ్, ఉజ్వల్, నాగచరణ్, సంజయ్, కుమార్,సతీష్, ఉమేష్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలీలు అంత ఐక్యంగా ముందుకు సాగాలి



### - సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మిట్ట కొల్ల సత్యనారాయణ
### -ఘనంగా భక్త మార్కండేయ స్వామి జయంతి వేడుకలు

దంతాలపల్లి,ఫిబ్రవరి01 (సూర్య మేజర్ న్యూస్):కుమ్మరి కుంట్ల గ్రామ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శనివారం భక్త మార్కండేయ స్వామి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పద్మశాలి కులదైవమైనటువంటి మార్కండేయ స్వామి పూజకి పరమశివుడు సహితం దిగివచ్చి చిరంజీవిగా మార్కండేయ స్వామిని ఆశీర్వదించాడ న్నారు.ప్రతినిత్యం మార్కండేయ స్వామిని పూజించాలని,జై మార్కండేయ నినాదాలతో, హోరెత్తించారు.అనంతరం తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం,రాష్ట్ర ఉపాధ్యక్షులు మిట్టకోల సత్యనారాయణ మాట్లాడుతూ వ్యాపార, విద్య,ఉద్యోగ, రాజకీయ రంగం లో పద్మశాలీలంతా ఐక్యంగా ఉండి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తేలిక మాణిక్యం, తేలిక బిక్షం, ఉపేందర్, శ్రీను, కూరపాటి ఉపేందర్, వెంకన్న, కోట నరసయ్య ,నరేష్, పాము వెంకన్న, జనార్ధన్, సిద్ధం సోమయ్య పద్మశాలి కులస్తులు పాల్గొన్నారు.

# వీరభద్రుని ఆలయంలో ప్రత్యేక పూజలు





**-ఆలయ అభివృద్ధి కి, భక్తుల సౌకర్యార్థం తమ వంతు సహకారం**

**-స్వామివారి సేవలో తామెప్పుడు సిద్ధం**

**-కురవి బస్టాండ్ లో మౌలిక సదుపాయాలను కల్పిస్తాం**

**-కిసాన్ పరివార్ సిఈఓ డాక్టర్ వివేక్**

కురవి పిబ్రవరి 1,మేజర్ న్యూస్ (సూర్య):కురవి మండల కేంద్రం లోని ప్రసిద్ధ శైవ క్షేత్రం శ్రీ శ్రీ భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి వారిని కిసాన్ పరివార్ సిఈఓ డాక్టర్ వివేక్ శనివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరభద్రస్వామి వారికి సేవ చేయడానికి తామెప్పుడూ సిద్ధంగా ఉంటామని అన్నారు. పిబ్రవరి 26వతేదీ నుండి మహాశివరాత్రి కురవి జాతర ప్రారంభం కానున్న నేపథ్యంలో భక్తుల సౌకర్యార్థం సహకరించడానికి తాము సిద్ధంగా ఉన్నామని, ఆలయ కార్యనిర్వహణాధికారి తో మాట్లాడి అవసరాలు తెలుసుకుంటామని తమవంతు సహకారం అందిస్తామని ఆయన అన్నారు. ఈమధ్య కాలంలో పదే పదే స్వామివారినిదర్శించుకుంటున్న ఆయన పవిత్ర పుణ్యక్షేత్రం, పర్యాటకపరంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతం అయిన కురవిలో బస్ స్టాండ్ ను కూడా సుందరంగా తీర్చిదిద్దేందుకు, సిసిరోడ్ల ఏర్పాటు, పచ్చదనం, పరిశుభ్రత వంటి అంశాలపైన ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని అన్నారు. మహాశివరాత్రి జాతర లోపే కూర్చోవడానికి బల్లాలు, ఫ్యాన్ లు, లైట్ లను తమ స్వంత ఖర్చులతో ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు. భవిష్యత్ లో కూడా అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు తమవంతు సహకారం ఉంటుందని ఆయన అన్నారు. కార్యక్రమం లో ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు, భీమ నాయక్ ,మండల కోఆర్డినేటర్ లు శివవర్మ, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ కు మొండిచేయి

**ఓట్లు సీట్లు బిజెపి ప్రధమ ప్రాధాన్యత**

**సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు**



హన్మకొండ ప్రతినిధి, ఫిబ్రవరి 01, మేజర్ న్యూస్ సూర్య:కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణాకు మరోసారి తీరని అన్యాయం జరిగిందని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు తెలిపారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక కేటాయింపులు ఏవీ లేవని, బీహార్ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అభివృద్ధి, ప్రత్యేక నిధుల కేటాయింపుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని, తెలంగాణ రాష్ట్రానికి ఐఐఎం, ఐఐటీ,సైనిక్ పాఠశాలలు,కేంద్ర విద్యా సంస్థలు రావాల్సి ఉండగా అవేమీ పట్టించుకోలేదన్నారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన 8 మంది బీజేపీ పార్లమెంటు సభ్యులు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడంలో విఫలమయ్యారని అన్నారు. అంకెలతో ఆదాయపు పన్ను మినహాయింపు మధ్యతరగతికి పెద్ద ఊరట అని బీజేపీ చేస్తున్న ప్రచారం అవాస్తవమని తెలిపారు. ఏపీ పునర్విభజన చట్టం అమలును బీజేపీ నిర్లక్ష్యం చేసిందని పేర్కొన్నారు. ములుగులోని తెలంగాణ గిరిజన విశ్వవిద్యాలయానికి అరకొర నిధులు కేటాయించడం తెలంగాణ రాష్ట్రంపై బీజేపీ సవతి తల్లి వైఖరికి నిదర్శనం అని తెలిపారు. ఆదిలాబాద్ లాంటి వెనుకబడ్డ జిల్లాలు బిజెపి పార్లమెంట్ అభ్యర్థిని గెలిపించినా కూడా వెనుకబడ్డ జిల్లాలకు ప్రత్యేక నిధులు, కేటాయింపులు బిజెపి సవతి తల్లి ప్రేమ చూపించిందని తెలిపారు. లక్షలాదిమంది యువకులకు ఉపాధి కల్పించే బయ్యారం ఉక్కు పరిశ్రమ ప్రాజెక్టును మూలకు పడేయడం దారుణం అన్నారు.కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ముందడుగు వేయడంలో అవసరమైన నిధులను కేటాంచలేదని, మణుగూరు నుంచి రామగుండం రైల్వే లైన్ పై పట్టించుకోలేదని తెలిపారు. తెలంగాణ అభివృద్ధి పట్టని విధంగా ఓట్లు సీట్లు మాత్రమే బిజెపి ప్రధమ ప్రాధాన్యతగా కనిపిస్తున్నదని విమర్శించారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీపి



శాయంపేట, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని కొప్పుల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గోలి మహేందర్ రెడ్డి తండ్రి గోలి నారాయణరెడ్డి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా శనివారం మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతి రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంగుల మనోహర్ రెడ్డి శనివారం సందర్శించి నారాయణరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి వెంట మాజీ వైస్ ఎంపీపీ లతా లక్ష్మారెడ్డి, ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు మేకల శ్రీను, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ మారేపల్లి నందం, గ్రామ శాఖ అధ్యక్షులు మేకల వెంకటేశ్వర్లు, దాసి శ్రావణ్ కుమార్, నాయకులు సావుల కృష్ణయ్య, అట్ల రమేష్, తిరుపతి, రాజయ్య, మామిడి శంకర్, దిండుగాల నాగార్జున, పెండ్యాల సారంగపాణి, దేవ్ పైడి, శ్రీధర్, సాంబయ్య, రాజిరెడ్డి, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

# వినతి పత్రం అందజేత.



కురవి పిబ్రవరి 1,మేజర్ న్యూస్ (సూర్య):చింతపల్లి,కొత్తూరు(సి) గ్రామాలను కురవి మండలంలో కలపాలనిప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ కు కొత్తూరు (సి), చింతపల్లి వాసులు వినతిపత్రం సమర్పించారు. ఈ మేరకు సానుకూలంగా స్పందించిన ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్అధికారులతో మాట్లాడి ప్రజలఅభిష్టం నెరవేరేలా చూస్తామని హామీ ఇచ్చారు.

**నిజమైన లబ్ధిదారులకే ప్రభుత్వ పథకాలు ఇవ్వాలి- ఎంసిపిఐ**

**- దంతాలపల్లి ఎంపిడిఓ వివేక్ రామ్ వినతిపత్రం**



దంతాలపల్లి ఫిబ్రవరి 01(సూర్యమేజర్ న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా పలు పథకాలు నిజమైన లబ్ధిదారులకు అందించాలని భారత కమ్యూనిస్టు పార్టీ ఎంసీపీఐ ఆధ్వర్యంలో దంతాలపల్లి ఎంపిడిఓ వివేక్ రామ్ కు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజమైన లబ్ది దారులకు ఇవ్వకుండా పార్టీ కార్యకర్తలను ఎంపిక చేయడం సరిఅయింది కాదని అన్నారు అధికారులు చొరవతీసుకొని నిజమైన లబ్ది దారులను ఎంపిక చేయాలని ఎంపిడిఓ ఎంసిపిఐవపార్టీ ఆధ్వర్యంలోకోరారు,ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ జిల్లా కమిటీ సభ్యులు మర్రిపెల్లి మోగిలి,బిచ్యనాయక్,మండల అధ్యక్షుడు గుగులోత్ కిషన్,దాస్రు,తదితరులు పాల్గొన్నారు

# ఈ నెల 4న టీ జీ ఓ సంఘం స్టాండింగ్ కమిటీ సమావేశం

**-హాజరుకానున్న రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసరావు**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 1,మేజర్ న్యూస్ (సూర్య ):మహబూబాబాద్ జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం స్టాండింగ్ కమిటీ సమావేశం తో పాటు నూతన సంవత్సరం డైరీ ఆవిష్కరణ ఫిబ్రవరి 4వ తేదీ మంగళవారం నిర్వహిస్తున్నట్లు మహబూబా జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు మహమ్మద్ రఫీ,కార్యదర్శి కొప్పు ప్రసాద్ లు ఓ ప్రకటన లో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు హాజరౌతరాన్నారు.ఈ సందర్భంగా జిల్లాలోని గెజిటెడ్ అధికారులందరూ మరియు జిల్లా ఆఫీసర్లు, మండల అధికారులు ఈ స్టాండింగ్ కమిటీ సమావేశానికి హాజరై జయప్రదం చేయాలన్నారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సత్యనారాయణ, సహాధ్యక్షులు,శ్యామ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు జగన్ మోహన్ రావు మరియు రాష్ట్ర నాయకులు కూడా హాజరవుతారని వారు తెలిపారు.

# పద్మశాలి యువసేన ఆధ్వర్యంలో ఘనంగా మార్కండేయ జయంతి



శాయంపేట, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్ సూర్య : మార్కండేయ జయంతిని పురస్కరించుకొని మండల పద్మశాలి యువసేన ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో అధ్యక్షులు వడ్డేపల్లి శ్రీనివాస్ మహర్షి భక్త మార్కండేయ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్త మార్కండేయుడి చిత్రపటానికి పూలమాలలు వేసి, స్వీట్లను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి యువసేన మాజీ అధ్యక్షులు బాసని ప్రకాష్, చిందం,రవి, బాసని బాలకృష్ణ, తుమ్మ ప్రభాకర్, బాసని మార్కండేయ, సాంబమూర్తి, కందకట్ల సంతోష్, బూర సంతోష్, దిండుగాల మురళి, కోమటి రాజశేఖర్, బండారి రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

# బిసి రాజకీయ యుద్ధభేరి సైకిల్ యాత్ర ప్రారంభం



హసన్పర్తి, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్ (సూర్య). బీసీ రాజకీయ యుద్ధభేరి కోసం సైకిల్ యాత్ర చేస్తున్న బీసీ నాయకుల సైకిల్ ర్యాలీనీ శనివారం భీమారం వద్ద కార్పొరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు జండా ఊపి ప్రారంభించారు.గత నెల 19న హైదరాబాద్ లో ప్రారంభమైన బి.సి రాజకీయ యుద్ధభేరి సైకిల్ యాత్ర శుక్రవారం భీమారం చేరుకుంది. భీమారం చేరుకున్న బి.సి నాయకులకు కార్పొరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు డీవిఆర్ గార్డెన్లో ఆశ్రయం కల్పించి వారికి కావలిసిన వసతిని ఏర్పాటు చేశారు. శనివారం ఉదయం ఈ సైకిల్ ర్యాలీకి కార్పొరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. బీసీ రాజకీయ గర్జనకు జిల్లాలోని వివిధ మండలాలతో పాటు ప్రతి ఒక్క గ్రామం నుండి బీసీలు ఆదివారం జరగబోయే బీసీ రాజకీయ యుద్ధభేరికు తరలి వచ్చి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. బీసీ రాజకీయ యుద్ధబేరి కోసం గత నెల హైదరాబాదులో బయలుదేరి ఈ సైకిల్ ర్యాలీతో పలు జిల్లాలలోని గ్రామ గ్రామాన బిసి ఉద్యమాన్ని తీసుకెళ్లేందుకు పోరాటం చేస్తున్న బీసీ నాయకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో దేశిని వీరాస్వామి, జక్కుల విజయ్ కుమార్, కొడారి కుమార్, జక్కుల శాంతన్, భైరబోయిన శ్రవణ్,చింతల శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం కోసం కదిలిరా కార్మిక






**రాష్ట్ర ప్రచార కార్యదర్శి, వరంగల్**

**ఇంచార్జీ వేములకొండ సంపత్**

**లేబర్ ఇన్సూరెన్స్ ను ప్రైవేట్ కు ఇవ్వొద్దు**

**పెండింగ్ లో ఉన్న ఇన్సూరెన్స్ ను విడుదల చేయాలి**

**కార్మికుల పెన్షన్ సౌకర్యం కల్పించాలి**

వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి1 మేజర్ న్యూస్(సూర్య)కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ప్రతి ఒక్క కార్మికుడు కదిలి రావాలని రాష్ట్ర ప్రచార కార్యదర్శి, వరంగల్ జిల్లా ఇన్చార్జి వేములకొండ సంపత్ అన్నారు.శనివారం జిల్లాలోని పలు మండలను పర్యటించిన సంపత్ కామల్ల ఐలన్న ఆధ్వర్యంలో ఫిబ్రవరి 3న హైదరాబాదులో లేబర్ ఆఫీస్ ముందు కార్మికుల సమస్యలపై జరిగే మహాదర్నాకు సంబంధించిన వాల్ పోస్టర్ ను కార్మికుల తో కలిసి అవిష్కారించారు.ఈ సందర్భంగా సంపత్ మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన మహా ధర్నాకు కార్మికులు అధిక సంఖ్యలో రావాలని అన్నారు.ఎన్నో ఏండ్లుగా కార్మిక సంక్షేమ కోసం చేస్తున్న పోరాటానికి ఫలితం లేకుండా పోతుందని అన్నారు.దీనికి గల ప్రధాన కారణం అధికారం చేపడుతున్న ప్రభుత్వాలు అని అన్నారు. కార్మిక సమస్యలను ఎన్నిసార్లు విన్నవించుకున్న పరిష్కారం చూపడం లేదని పైగా అన్యాయం చేసే ప్రయత్నమే తప్ప కార్మికులకు న్యాయం చేస్తాలేరని విమర్శించారు. దానికి ప్రధాన కారణం లేబర్ ఇన్సూరెన్స్ ను ప్రైవేటు కంపెనీలకు అప్ప జెప్పడం,నాలుగు లేబర్ కోడ్ లు తీసుకువచ్చి కార్మికులను మోసం చేయాలని చూడడం కాదా అని అన్నారు.బ్రోకర్లకు అడ్డగా మారుస్తూ నిజమైన కార్మికులను మోసం చేస్తూ, ఇన్సూరెన్స్ దరఖాస్తులను పెండింగ్లో పెట్టి ఇబ్బందులకు గురి చేయడం జరుగుతుందని అన్నారు. అలాగే 1996 చట్టం ప్రకారం సంక్షేమ పథకాలు కార్మికులకు అందడం లేదని విమర్శించారు. అంతేకాకుండా ఇంతవరకు కార్మిక శాఖకు వెల్ఫేర్ బోర్డ్ లేదని అన్నారు. వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేసి దొంగ లేబర్ కార్డులను రద్దు చేయాలని కోరారు. 50 సంవత్సరాలు దాటిన కార్మికులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా ఈ దొంగ ప్రభుత్వాల మాటలు వినడం కాకుండా కార్మికులమే ఐక్యతగా నిలబడతు కార్మిక సమస్యల పరిష్కారానికై ఏకం కావాలన్నారు.ఐలన్న ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున చేపడుతున్న మహా దర్నాకు జిల్లాలోని,ప్రతి మండలంలోని కార్మికులు పాల్గొని తమ వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో ఎండి అజిముద్దీన్, జైపాల్ మాతంగి, సుమన్ సిద్ధెంకి, వస్కుల భాస్కర్,భరత్, ప్రశాంత్,శేఖర్, ప్రవీణ్,రమేష్,శ్రీదర్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు అండగా ఉంటా



**ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తాం**

**-ఎమ్మెల్యే డా. బి. మురళీ నాయక్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 01,మేజర్ న్యూస్ (సూర్య ):తెలంగాణ ఉద్యమకారులకు తాను అండగా ఉంటానని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీ నాయక్ భరోసా ఇచ్చారు. శనివారం తెలంగాణ ఉద్యమకారుడు శంతన్ రామరాజు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో ఎమ్మెల్యే కు కలిసి ఉద్యమకా రులకు ప్రభుత్వం ఇచ్చిన హామీల విషయంపై మాట్లాడారు. ఈసందర్భంగా మురళీ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తామ న్నారు.ఎందరో విద్యార్థులు, మేధావుల బలిదానాల పునాదులపై ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారులకు గత ప్రభుత్వం నుండి చీదరింపులు, చీత్కారాలే ఎదురయ్యాయని విచారం వెలిబుచ్చారు. మలిదశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరులూదిన మానుకోట గడ్డ ఉద్యమకారులను అన్ని విధాలా ఆదుకునేందుకు ప్రణాళికలు రచిస్తున్నామ న్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలో భాగంగా 250గజాల జాగతో పాటు ప్రభుత్వ పథకాల్లో పెద్దపీట వేస్తామన్నారు. గత పదేళ్ళలో ఉద్యమకారులు ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారని ఆవేదన వ్యక్తంచేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే ఉద్యమకారుకారులను గుర్తింపు వచ్చిన విషయాన్ని మరువరాదన్నారు. రాబోయే రోజుల్లో ఇందుకు సంబంధించిన వ్యూహాలను సిద్ధం చేస్తామన్నారు. విలువైన సమయాన్ని, డబ్బును, ఆరోగ్యంతో పాటు ప్రాణాలు పోగొట్టుకున్న ఎందరో ఉద్యమకారులను, ప్రాణత్యాగం చేసిన కుటుంబాలకు ప్రభుత్వ సహాయం ఉంటుందన్నారు.ఏ ఉద్యమకారుడూ ఆందోళన చెందొద్దని ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలన్నారు.

## పార్టీ గద్దెలు,శిలాఫలకాలు మూసివేత



డోర్నకల్ ఫిబ్రవరి 01: మేజర్ న్యూస్ (సూర్య) ఎమేల్సీ ఎన్నికలు నేపథ్యంలో ఎన్నికల కోడ్ సందర్భంగా డోర్నకల్ మండలంలోని పలు గ్రామాల్లో, తండాల్లో పార్టీ గద్దెలను,శిలా ఫలకాలను మూసివేశారు వివిధ రాజకీయ పార్టీల నాయకుల ప్లెక్సీలను తీసివేశారు.ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు మూసివేస్తున్నట్లు అధికారులు చెప్పారు.ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పార్టీకి సంబంధించిన సమావేశాలను,సభలను, ర్యాలీలను నిర్వహించకూడదన్నారుఈ నిబంధనలను ఉల్లంఘించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు

## అక్రమ ఇసుకరవాణాకు పాల్పడితేకఠిన చర్యలతో పాటు జరిమానతప్పదు

### తహసిల్దార్ కే రాజు

### ఇసుక రవాణా చేసే దారిలో ట్రెంచ్ కొట్టించిన తహసిల్దార్



నెల్లికుదురు ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్(సూర్య) అక్రమంగా ఇసుక రవాణాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవనితహసిల్దార్ కోడి చింతల రాజు అన్నారు.శనివారం మండలంలోనిమునిగలవేడు బ్రాహ్మణ కొత్తపెల్లిశివారు మామిడితోట,ఎస్సీ కాలనీ శివారులో ఆకేరు వాగు నందు అక్రమ ఇసుక రవాణా జరగకుండా తాసిల్దార్ ఆధ్వర్యంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ అబ్దుల్ రెహమాన్ జెసిబి సహాయంతో ట్రెంచ్ కొట్టించారు.అనంతరం వారు మాట్లాడుతూఅక్రమ ఇసుక రవాణా అడ్డుకోవడానికివివిధ చర్యలు చేపడుతున్నామని,ఇదేవిధంగా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితేలక్ష రూపాయల జరిమానా తో పాటు ట్రాక్టర్లను బైండోవర్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్లు శేఖర్,లోకేష్,ఉమేష్,రాజు,అనిల్ కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు



కేసముద్రం, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్ (సూర్య): మండల పద్మశాలి సంఘ భవనంలో మార్కండేయ మహర్షి జయంతి వేడుకలు మండల అధ్యక్షు డు దాసరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండ ల ప్రధాన కార్యదర్శి కాముని కుమారస్వామి, కోశాధికారి బొద్దుల సురేందర్, కాకతీయ టెక్స్ టైల్ పార్క్ అధ్యక్షుడు ఊరుగొండ శ్రీరాములు,గౌరవాధ్యక్షులు అనుమాండ్ల సమ్మయ్య, యువజన అధ్యక్షులు చలమల్ల కిరణ్,పట్టణ కోశాధికారి మిడతనపల్లి ప్రకాష్,కుల బాంధవులు పాల్గొన్నారు.

# లక్ష డప్పులు వేయి గొంతుకలు వాల్ పోస్టర్ ఆవిష్కరణ



### ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు శాగంటి రమేష్ మాదిగ

దంతాలపల్లిఫిబ్రవరి01(సూర్య న్యూస్) మండల కేంద్రంలో,ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షుడు సోమారపు లింగయ్య,ఆధ్వర్యంలో వివిధ గ్రామాల నుండి గ్రామ కమిటీ ఎమ్మార్పీఎస్ నాయకులు ఫిబ్రవరి 7న,"వేల గొంతులుబిలక్ష డప్పులు"మాదిగల సంస్కృతిక కళా ప్రదర్శనను విజయవంతం చేయాలని నేడు వాల్ పోస్టర్ మరియు కరపత్రం ఆవిష్కరణ చేయడం జరిగింది.తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 7 తారీఖున జరగబోతున్న లక్ష డప్పులు వేయి గొంతుకలు సభకు మాదిగలు మాదిగ ఉప కులాలు ఎస్సీ వర్గీకరణ కోరుకునే ప్రజా ప్రజాస్వామీక వాదులు ఎంఆర్పిఎస్ కు అండదండలుగా ఉండి భారీ సంస్కృతిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మండల అధ్యక్షుడు సోమరపు లింగన్న మాదిగ, మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి మధు మాదిగ, అధిల్ మిడతపల్లి సురేందర్,గుమ్మడవెల్లి బాబు, మాదిగ, మండల ఉపాధ్యక్షుడు మాధవన్ మండల సహాయక కార్యదర్శి యాసారపు కమలాకర్ మాదిగ సహకారం, డప్పు కళాకారుల మండల అధ్యక్షుడు ధర్మారపు సందీప్

# ఫిబ్రవరి 7న జరగబోయే లక్షడప్పులు.. వేల గొంతులు'కార్యక్రమం విజయవంతం చేయండి



### పోస్టర్ ఆవిష్కరించిన, ఎమ్మార్పీఎస్, ఎం ఈ ఎఫ్ సంఘాల నాయకులు

తొర్రూర్ ఫిబ్రవరి 01మేజర్ న్యూస్ (సూర్య):30 ఏళ్లకు పైబడి మాదిగలు మాదిగ ఉపకులాలు చేసిన పోరాటపాటిమాకు, ఆగస్టు ఒకటి 2024 సుప్రీంకోర్టు,ఎస్సీ వర్గీకరణ అమలు చేసే అధికారం రాష్ట్రాలకు ఉందని వెలువరించిన తీర్పును వెంటనే అమలు చేయాలని కోరుతూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఈ నెల 7 న హైదరాబాదులో జరిగే 'లక్ష డప్పులు.. వేల గొంతులు' మాదిగల భారీ ప్రదర్శనకు మాదిగలు మాదిగ ఉప కులాలు తరలిరావాలని దళిత, ప్రజా సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని తొర్రూరు పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఫిబ్రవరి 7 నాడు జరిగే లక్ష డప్పులు.. వేల గొంతులు మహా ప్రదర్శనను తొర్రూర్ మండలం నుంచి వేలాదిగా డప్పులతో బయల్దేరి విజయవంతం చెయ్యాలని పిలుపునివ్వడం జరిగిందన్నారు. సుప్రీంకోర్టు తీర్పుతో మాదిగల ఆకాంక్ష ఫలించిందని భావించామని, అయితే కొందరు స్వార్ధపరులు బహిరంగంగా వ్యతిరేకించడం సరైనది కాదన్నారు. ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకించే దుష్టశక్తుల గుండెల్లో మాదిగ డప్పుల మోతలతో ఉక్కిరిబిక్కిరి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పాటమ్మ రాంబాబు, ఎం ఈ ఎఫ్ రాష్ట్ర నాయకులు, సోమారపు ఐలయ్య మాదిగ, దళిత రత్న గుండాల నరసయ్య, తొర్రూర్ ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య మాదిగ, మాజీ మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య మాదిగ తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పంతం సురేందర్ మాదిగ, ఎం ఎస్ ఎఫ్ సీనియర్ నాయకులు రాయిశెట్టి ఉపేందర్ మాదిగ, నాయకులు రాయిశెట్టి వెంకన్న మాదిగ, నకెర కంటి వెంకన్న మాదిగ, మల్లేష్ మాదిగ, ధర్మారపు నాగయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# తరిగొప్పుల మండల స్థాయి ప్రజ్ఞోత్సవాలు





తరిగొప్పుల ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్ (సూర్య) శనివారం రోజున స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖ-తరిగొప్పుల ఆధ్వర్యంలో చిన్నారి విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను, కళాత్మకతను వెలికి తీయుటకు ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసి మండల స్థాయి ప్రజ్ఞోత్సవంపనిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీమతి నెల్లుట్ల జానకి మాట్లాడుతూ ప్రజ్ఞోత్సవం వంటి కార్యక్రమాలలో విద్యార్థులను చదువుపై దృష్టి సారించి ఉన్నత పరిజ్ఞానాన్ని పొందడానికి ఉపయోగపడుతుందని, చురకుదనాన్ని తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తరిగొప్పుల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బానోతు రవీందర్ మరియు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు ఎంత ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ మండల స్థాయి ప్రజ్ఞోత్సవంలో కథలు చదవడం రాయడం బృంద నృత్యం, సోలో సాంగ్, స్కిట్, స్పెల్ విజార్డ్, క్విజ్, చిత్రలేఖనం మొదలైన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థుల విద్యార్థులకు బహుమతులను అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కౌడ లక్ష్మీనారాయణ, గునిగంటి యాదగిరి, తాళ్ళపల్లి శివ ప్రసాద్ ,శాగ కుమారస్వామి, బత్తుల నరేందర్, నిర్మల తాటికొండ పెద్దన్న వీరస్వామి రాములు, గంగుల ప్రవీణ్ కుమార్ ,ఆంగోతు సుజాత, శ్రీధర్ రెడ్డి, ఆకుల రాజనరేష్ ,అనిత,సరిత పాలెపు విజయ లిల్లీ మేరీ ,ఆవుల అమర్నాథ్ ,కవిత శ్రీహౌ తాటికొండ మహాలక్ష్మి, కన్నారపు అనూష, కరుణతదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఏఐఎస్ఎఫ్ జాతీయ సమితి సమావేశాల కరపత్రాల విడుదల




హన్మకొండ ప్రతినిధి ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్ సూర్య :అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) జాతీయ సమితి సమావేశాలను విజయవంతం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ల్యదల్లా శరత్ పిలుపునిచ్చారు. అనంతరం శివనగర్ తమ్మెర భవన్ లో ఏఐఎస్ఎఫ్ వరంగల్ జిల్లా కార్యాలయంలో కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా శరత్ మాట్లాడుతూ విద్యార్థులకు సమావేశాల ప్రాముఖ్యతను వివరించారు. దేశవ్యాప్తంగా విద్యార్థి సమస్యలు, నూతన విద్యా విధానం, విద్యార్థి హక్కులు వంటి అంశాలపై జాతీయ స్థాయిలో చర్చించేందుకు ఈ సమావేశాలు ముఖ్యమైన వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి హరీష్, సాగర్, శివ,ఇతర నాయకులు పాల్గొన్నారు.

# మత్స్య కారుల జిల్లా సదస్సును జయప్రదం చేయండి



హసన్పర్తి, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్ (సూర్య). పిబ్రవరి 6న హనుమకొండ ప్రెస్ క్లబ్ మీటింగ్ హాల్ లో జరిగే మత్స్య కారుల జిల్లా సదస్సు పోస్టర్ ను హసన్పర్తి మండలం వంగపహాడ్ లో శనివారం తెలంగాణ మత్స్య కారులు, మత్స్య కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తెట్టె రవి ఆవిష్కరించారు. అనంతరం రవి మాట్లాడుతూ..పిబ్రవరి 6 న జరుగు సదస్సుకు హాసనపర్తి మండలం నుండి మత్స్యకారులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని, ఈ సదస్సు జయప్రదం కావడానికి మత్స్యకార పెద్దలు, శ్రేయోభిలాషులు సహకరించాలని కోరారు. మత్స్యకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడం కోసం ఈ సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు.తెలంగాణలో భూముల రేట్లు విపరీతంగా పెరిగిపోవడం వలన రాష్ట్ర వ్యాప్తంగా భూ దందాలు రియల్ ఎస్టేట్ మాఫియా పెద్ద ఎత్తున చెరువులు కుంటలు జల వనరులు నది పరివాహక (ప్రాంతాల భూములను కబ్జాలు చేస్తున్నారు. మన సంఘం గత 20 సంవత్సరాల నుండి చెరువులు కుంటల కబ్జాల పై అనేక పోరాటాలు చేసిందన్నారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా సంస్థ ఏర్పాటు చేయడం అభినందనీయమని, రాష్ట్ర వ్యాప్తంగా విస్తరింప చేయాలని రవి డిమాండ్ చేశారు. సొసైటీలకు ఇవ్వాలని, 50 సంవత్సరాలు దాటిన మత్స్యకారుడికి పెన్షన్ సౌకర్యం కల్పించాలని, ప్రతి మండలం లో అధునాతన ఫిష్ మార్కెట్లో ఏర్పాటు చేయాలని, చేపలకు మద్దతు ధర కల్పించాలన్నారు. వృత్తి చేస్తూ వేలాది మంది మత్స్య కారులు సమాజానికి అవసరమైన పోషక విలువలుగలిగిన చేపలను అందిస్తూ వారు మాత్రం అర్ధాకలితో, ఇప్పటికి చాలి చాలని పూరిగుడిసెల్లో జీవిస్తున్నారన్నారు. ప్రభుత్వం ప్రకటించిన డబుల్ బెడ్రూమ్ ఇండ్లు మంజూరి చేయాలని రవి డిమాండ్ చేశారు. మత్స్య కారుల డిమాండ్లతో ఈ సదస్సు జరుగుతుందన్నారు. ఈ సదస్సుకు జిల్లాలో ఉన్న మత్స్యకారులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ మత్స్య కారులు, మత్స్య కార్మిక సంఘం నాయకులు ములకలపల్లి రాజు, ములకలపల్లి సదానందం, ప్రసాద్, తెట్టె బాబు, పిట్టల చేరలు తదితరులు పాల్గొన్నారు.

# అపరిశుభ్ర హెూటళ్లకు జరిమానాలు





## అపరిశుభ్ర హెూటళ్లకు జరిమానాలు

## రెండు హెూటల్ లకు రూ.60 వేల పెనాల్టీ విధింపు

హనుమకొండ ప్రతినిధి ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్ సూర్య:అపరిశుభ్ర పరిస్థితుల్లో హెూటల్స్ నిర్వహిస్తున్న నిర్వాహకులకు బల్దియా ముఖ్య ఆరోగ్యాధికారి డా. రాజారెడ్డి పెనాల్టీ విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కే యూ సి రెండవ గేటు సమీపంలో గల కనకయ్య హెూటల్, రెడ్డి హెూటల్ ల నిర్వాహకులు సరియైన హైజీన్ పద్ధతులు పాటించడం లేదని ఫిర్యాదులు అందాయని, ఈ నేపథ్యంలో శనివారం ఆకస్మికంగా అట్టి హెూటల్ లలో తనిఖీలు నిర్వహించడం జరిగిందని, వంట గది మూత్రశాలల నిర్వహణ సరిగా లేదని వర్కర్ లకు పి పి ఈ కిట్లు లేవని, ఫైర్ సేఫ్టి లేదని, హెూటల్ ఆవరణ అపరిశుభ్రత తో ఉందని, డ్రైన్ ఔట్ లెట్ సరిగా లేదని జాలీ అమర్చలేదని, హెూటల్ వ్యర్థాలు నేరు గా డ్రైన్ లోకి వదలడం తదితర కారణాలను గుర్తించడం జరిగిందని తెలిపారు. నిబంధనల ఉల్లంఘనల దృష్ట్యా కమిషనర్ ఆదేశాల మేరకు కనకయ్య హెూటల్ కు రూ.50 వేలు రెడ్డి హెూటల్ కు రూ.10 వేలు పెనాల్టీ విధించడం జరిగిందని అన్నారు. నగర పరిధి లోని హెూటల్ నిర్వాహకులు ఆరోగ్యకర వాతావరణం లో హెూటల్స్ నిర్వహించాలని లేనిచో నిబంధనల మేరకు జరిమానాలు విధింపుతో పాటు సీజ్ చేసే అధికారం బల్దియా కు ఉందని సి ఎం హెచ్ ఓ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ సూపర్వైజర్ నరేందర్ సానిటరీ ఇన్స్పెక్టర్లు గోల్కొండ శ్రీను, అనిల్, సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యువత చెడు మార్గంలో ప్రయాణించరాదు





## గ్రామీణ స్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించిన ధర్మసాగర్ సిఐ ప్రవీణ్ కుమార్

ధర్మసాగర్ ఫిబ్రవరి 1 (మేజర్ న్యూస్)బీ యువత చెడు మార్గంలో పయనించకుండా ఉండేందుకై పెద్దలు వారి అలవాట్లను గమనిస్తూ ఉండాలని ధర్మసాగర్ సీఐ ప్రవీణ్ కుమార్ అన్నారు. ధర్మసాగర్ మండల కేంద్రంలో శనివారం గుర్రప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామీణ స్థాయి క్రికెట్ క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన యువతను ఉద్దేశించి మాట్లాడారు. క్రీడల్లో పాల్గొనే యువకులు మంచి ఆరోగ్యంతో ఉంటారని, క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంచడంతోపాటు శరీర దారుఢ్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ధర్మసాగర్ గ్రామంలోని యువకుల కోసం నిర్వహించిన ఈ క్రీడా పోటీల్లో ఎనిమిది జట్లు పాల్గొన్నాయని, ప్రభు 11 ,యాదవ్స్ 11, గడ్డ 11, భరత్ నగర్ టీం, దేవర టీం, చర్చి టీం, ఫ్రెండ్స్ టీం, ఎస్ ఎఫ్ ఏ టీం మొత్తం 8 టీంలు ఈ పోటీల్లో పాల్గొన్నాయి. శనివారం 4 టీంలు గెలుపొందగా నాలుగు టీములు ఓటమి గెలుపొందిన నాలుగు టీంలకు ఆదివారం సెమీఫైనల్స్,ఫైనల్స్ నిర్వహిస్తారని తెలిపారు. ప్రథమ బహుమతి పొందిన విజేతకు పదివేల రూపాయలు ట్రోఫీ, ద్వితీయ బహుమతి పొందిన టీంకు 5000 రూపాయల బహుమతి ట్రోఫీని బహూకరిస్తారని నిర్వాహకులు తెలిపారు. యువతనే దేశానికి వెన్నెముక అనే సంగతి ప్రతి ఒక్కరికి యువతను చెడు మార్గంలో పయనించకుండా ఉండేందుకై ఇలాంటి క్రీడలు నిర్వహించడం ఎంతో ఆనందదాయకమని సిఐ అన్నారు. ఓటమి గెలుపులు సహజమని ఓడిపోయిన వారు తక్కువ వారు కాదని గెలుపొందిన వారు గొప్పవారు కాదని జట్టుగా ప్రయత్నిస్తేనే ఏదైనా విజయం పొందుతారని ఆయన తెలిపారు. క్రీడాకారులంతా తమ చదువులతో పాటు క్రీడల్లో నైపుణ్యం సంపాదిస్తే ఉద్యోగ అవకాశాలు మెరుగ్గా ఉంటాయని తెలిపారు. విద్యార్థి దశలో ఉండే ఉత్సాహం నిరంతరం కొనసాగాలంటే చదువుల్లో రాణించాలని ఆయన కోరారు. నేటి సమాజాన్ని పట్టిపీడిస్తున్న డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాల కు యువకులు దూరంగా ఉండాలని వారు పిలుపునిచ్చారు. గ్రామంలో మంచి జరిగేందుకై అందరూ ఐకమత్యం తో ఉండాలని సిఐ కోరారు. సైబర్ నేరాల పట్ల ప్రతి యువకుడు అవగాహన కలిగి ఉండాలని ఆయన కోరారు. ఆపద కాలంలో 100 డయల్ ను ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై నరసింహారావు, ఎస్సై రణధీర్ రెడ్డి, గుర్రపు ప్రసాద్,బొడ్డు ప్రదీప్, మహమ్మద్ యాసీన్, ఎనిమిది జట్లకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు.

# టెన్త్ క్లాస్ విద్యార్థులకు ప్రతిరోజు సాయంత్రం స్నాక్స్ పంపిణీ కార్యక్రమం షురూ

కేసముద్రం,ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కేసముద్రం స్టేషన్ జిల్లా పరిషత్ హైస్కూల్ నందు పదవ తరగతి చదివే విద్యార్థులకు సాయంత్రం పూట స్నాక్స్ అందజేసే కార్యక్రమం శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధానోపా ధ్యాయులు బి.రాజు మాట్లాడుతూ.. ప్రతిరోజు సాయంత్రం పూట విద్యార్థులకు చిరు ధాన్యాలకు సంబంధించిన ఆహార పదార్థాలు అందజేస్తామని,ఫలితంగా విద్యార్థుల ఆకలిని తీర్చడంతో పాటు ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు శ్రీనివాస్, నర్సింహ రెడ్డి, కుమారస్వామి, మధు, యాదగిరి, మదన్మోహన్, శ్రీనివాసులు, ముదిగిరి సదయ్య, బొల్లెద్దు చందర్, భద్రాసింగ్, లక్ష్మి కుమారి, శ్రీనివాస్, కొమ్ము రాజేందర్, జ్యోతి, సత్యనారాయణలు పాల్గొన్నారు.



## .కేయు నూతన రిజిస్ట్రార్ గారిని కలిసిన కేయు పార్ట్ టైం అధ్యాపకులు



హసన్పర్తి, ఫిబ్రవరి 01 మేజర్ న్యూస్ సూర్య,కాకతీయ యూనివర్సిటీ నూతన రిజిస్ట్రార్ గా పదవి భాద్యతలు చేపట్టిన ఆచార్య రాంచంద్రం ను మర్యాద పూర్వకంగా శనివారం కలిసి శాలువా పులా గుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపిన కేయు పార్ట్ టైం అధ్యాపకుల సంఘం నాయకులు ఈ కార్యక్రమంలో పార్ట్ టైం అధ్యాపకుల సంఘం అధ్యక్షులు సోల్తి కిరణ్ గౌడ్, జనరల్ సెక్రటరీ డా.నాగేశ్వర్ రావు,సుమంత్,మోహన్ శ్రీకాంత్ యాదవ్, పెరుమాండ్ల వెంకటేశ్వర్లు, శ్యాసుందర చారి,రవీందర్, రజినీకాంత్,డాక్టర్ జి. మాణిక్యరావు డాక్టర్ పి. శ్రీనివాస్ డాక్టర్ వై .ప్రభాకర్,సోమలింగంలక్ష్మణ్, సీనియర్ పార్ట్టైం అధ్యాపకులు పాల్గొన్నారు

## లక్ష డప్పులు వేల గొంతుకలు సభనువిజయవంతంచేయండి ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి మహబూబాబాద్ జిల్లా అధికార ప్రతినిధి మిడతపల్లి యాకయ్య. కొత్త గూడ లో పోస్టర్ ఆవిష్కరణ



కొత్తగూడ ఫిబ్రవరి 01 (మేజర్ న్యూస్ ( సూర్య)లక్ష డప్పులు వేల గొంతుకలు సభను విజయవంతం చేయుటకై వాల్ పోస్టర్లు మండల కేంద్రంలో శనివారం రోజున ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు చింత అనిల్ మాదిగ ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగాఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మానుకోట జిల్లా అధికార ప్రతినిధి మీడతపల్లి యాకయ్య మాదిగ మాట్లాడుతూ పద్మశ్రీ అవార్డు గ్రహీత ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ చేస్తున్న ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ ఉద్యమం చివరి దశకు చేరుకుందని, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ జరిగి తీరాల్సిందే అని ఫిబ్రవరి ఏడవ తేదీన హైదరాబాద్ మహానగరంలో లక్ష డప్పులు వేల గొంతుకలు అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ చేస్తున్న ఎస్సీ, ఏబిసిడి వర్గీకరణ ఉద్యమ మహోన్నతమైనదని

ఈ ఉద్యమానికి తెలంగాణ రాష్ట్రంలోని కవులు కళాకారులు మేధావులు విద్యావేత్తలు ఆయా కుల సంఘాల పెద్దలు మద్దతుగా ఫిబ్రవరి ఏడవ వ తేదీన నిర్వహించే లక్ష డప్పులు వేల గొంతుకలు కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం కొత్త గూడ మండలంలోని ప్రతి మాదిగ పల్లె నుండి డప్పు సంకన వేసుకొని హైదరాబాద్ మహా నగరాన్ని చేరుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు, తీగల ప్రేమ్ సాగర్ మాదిగ, గుగ్గిళ్ళ వెంకన్న మాదిగ, బాల్య శంకర్ మాదిగ, మండల కార్యదర్శి మిడతపల్లి విక్రమ్, అధికార ప్రతినిధి తాళ్లపల్లి ప్రభాకర్, కోశాధికారి గుడెల్లి రవి, ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు గుగ్గిళ్ళ వెంకన్న, శ్రీను మాదిగ, బోడ రవి మాదిగ, సౌరం సుధాకర్, జను కిరణ్, మచ్చ సూరయ్య మాదిగ, బుడిగజంగాల నాయకులు, హస్తం ఎల్లయ్య, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# కాటమయ్య బోనమెత్తిన సమ్మన్న..





## శ్రీకంఠ మహేశ్వరుడి విగ్రహ ప్రతిష్టపాన లో పాల్గొన్న చిలువేరు సమ్మయ్య గౌడ్ సమ్మయ్య గౌడ్ ను సన్మానించి కృతజ్ఞతలు తెలిపిన గౌడ కులస్తులు

కేసముద్రం,ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం మండలం ఇంటికన్నె గ్రామానికి చెందిన గౌడ కులస్తుల ఆరాధ్య దైవం కాటమయ్య (కంఠ మహేశ్వరుడి)గుడి నిర్మాణానికి గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ఇటీవల రూ.50,116 ల భారీ విరాళం అందజేశారు. గౌడ కులస్తులు విగ్రహ ప్రతిష్టాపనకు హాజరు కావాలని సమ్మయ్య గౌడ్ కు ఆహ్వాన పత్రిక అందజేయగా శుక్రవారం శ్రీ సురమాంబ కంఠ మహేశ్వరుడి విగ్రహ ప్రతిష్టాపనలో భాగంగా నిర్వహించిన ప్రత్యేక పూజల్లో సమ్మయ్య గౌడ్ పాల్గొని జలాభిషేకం చేశారు. అనంతరం ఇంటికన్నె గౌడ కులస్తుల తో పాటు గ్రామ ప్రజలంతా అష్టైశ్వర్యాలతో ఆయు రారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆ కంఠ మహేశ్వరుడిని కోరుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలియ జేశారు.అనంతరం దాత చిలువేరు సమ్మయ్య గౌడను వారు శాలువాతో ఘనంగా సన్మానించారు. అడిగిన వెంటనే స్పందించి భారీ విరాళం అందజేసి నందుకు గాను గౌడ కులస్తుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ఆ కంఠమహేశ్వరుడి ఆశీర్వాదం వారికి వారి కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ గౌరవ సలహా దారులు సామల నర్సయ్య,ఎర్రంశెట్టి అశోక్ కుమార్ ,చాగంటి శ్రీను, కొండేటి కళాధర్,పబ్బతి ప్రశాంత్ గౌడ్,ఇంటికన్నే గౌడ కుల పెద్దలు,ఆలయ కమిటీ బాధ్యులు, గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చిన్నగూడూరు వాసికి వ్యాయామ విద్యా విభాగంలో డాక్టరేట్.!




మరిపెడ,ఫిబ్రవరి 01,మేజర్ న్యూస్(సూర్య):ఉస్మానియా యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం పరిశోధకుడు గాడిపెల్లి సునీల్ కుమార్ గౌడ్ డాక్టరేట్ పట్టా సాధించారు.ఈ మేరకు విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్. కృష్ణంరాజు సునీల్ కుమార్ కి డాక్టరేట్ ప్రకటించారు. "రిలేషన్షిప్ బిట్వీన్ బాడీ టైప్స్ అండ్ ఫిజికల్ ఫిట్నెస్ వేరియబుల్స్ అమాంగ్ ఇంజనీరింగ్ కాలేజ్ స్టూడెంట్స్ ఇన్ వెస్ట్ తెలంగాణ"అనే అంశంపై పరిశోధన గ్రంధాన్ని సమర్పించినందుకు డాక్టరేట్ లభించింది.ఉస్మానియా యూనివర్సిటీ మాజీ ఎడ్యుకేషన్ డీన్ సీనియర్ ప్రొఫెసర్.పి.వెంకట్ రెడ్డి పర్యవేక్షణలో పిహెచ్.డి పూర్తి చేశారు. మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్టు గాడిపెల్లి చక్రయ్య - భాగ్యలక్ష్మి దంపతుల కుమారుడు సునీల్ కుమార్ ప్రాథమిక విద్య నుంచి పీహెచ్ డి వరకు ప్రభుత్వ పాఠశాల,కళాశాలల్లో విద్యను అభ్యసించారు. రాష్ట్ర గవర్నర్,జిల్లా కలెక్టర్ల నుంచి అనేక అవార్డులు, రివార్డులు పొందారు. కాకతీయ యూనివర్శిటీ నుండి బీపీఈడి,ఎంకాం గోల్డ్ మెడల్,ఉస్మానియా యూనివర్సిటీ నుండి ఎంపిఈడీ గోల్డ్ మెడల్, పిహెచ్డి డిగ్రీ సాధించారు. ఫిజికల్ ఎడ్యుకేషన్ సబ్జెక్ట్ లో జాతీయ స్థాయిలో నిర్వహించే యూజీసీ నెట్, రాష్ట్ర స్థాయిలో నిర్వహించే ఆంధ్రప్రదేశ్,తెలంగాణ సెట్ పరీక్షల్లో అర్హత సాధించారు. ముంబాయిలో ఫిజికల్ ఫిట్నెస్ సర్టిఫికెట్ కోర్స్ లో ఎన్ఐఎస్ పూర్తి చేసి స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా నుంచి మెరిట్ సర్టిఫికెట్ పొందారు.అంతర్జాతీయ, జాతీయ స్థాయిలో ఫిజికల్ ఎడ్యుకేషన్,స్పోర్ట్స్ లో ఇరవైకి పైగా రీసర్చ్ ఆర్టికల్స్, జర్నల్స్ తదితర పేపర్ పబ్లికేషన్స్ చేశారు.ప్రస్తుతం జేఎన్టీయూ మంథని ఇంజనీరింగ్ కాలేజీలో ఫిజికల్ డైరెక్టర్ గా విధులు నిర్వహిస్తున్నారు.ఈ పరిశోధన పూర్తి చేయడంలో సహకరించిన పిహెచ్డి గైడ్ ప్రో. వెంకట్ రెడ్డి,డిపార్ట్మెంట్ హెడ్,డైరెక్టర్ ప్రో.రాజేష్ కుమార్,ఎడ్యుకేషన్ డీన్ ప్రో.ఎల్.బి.లక్ష్మీకాంత్ రాథోడ్,ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్,బిఓఎస్ చైర్మన్ ప్రో. బిడ్ల సునీల్ కుమార్, యూనివర్శిటీ స్పోర్ట్స్ బోర్డ్ సెక్రెటరీ ప్రో.కే.దీప్లా,ప్యానెల్ బోర్డ్ ఎగ్జామినర్స్ డాక్టర్.సిద్ధ జగన్ మోహన్,డాక్టర్.పి. సుప్రీయ,కుటుంబ సభ్యులకు,స్నేహితులకు, జేఎన్టీయూ మంథని కళాశాల ప్రిన్సిపాల్ సీనియర్ ప్రొఫెసర్. బి.విష్ణువర్ధన్ కృతజ్ఞతలు తెలిపారు.

# సీఎంఆర్ ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్



మహబూబాబాద్ టౌన్, ఫిబ్రవరి1,మేజర్ న్యూస్ (సూర్య ):మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో గ్రామీణ ప్రాంతాలకు చెందిన నిరుపేదలకు 2,59,500-రెండు లక్షల యాభై తొమ్మిది వేల ఐదు వందల రూపాయల విలువ గల సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు మాజీ మంత్రి ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు బోడ శ్రీను నాయక్, బాదే నాగయ్య, అల్లూరి కిషోర్ వర్మ, ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి,సూరయ్య, బొమ్మకంటి వెంకట్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీఐ మాజీ కమిషనర్ శంకర్ నాయక్ కుటుంబసభ్యుల జులుం

**- లోన్ స్టేట్ మెంట్ ఇవ్వలేదంటూ మేనేజర్,ఫీల్డ్ ఆఫీసర్లపై భౌతిక దాడి**

**- పోలీసులకు ఫిర్యాదు చేసిన బ్యాంకు సిబ్బంది**





మరిపెడ,ఫిబ్రవరి 01,మేజర్ న్యూస్(సూర్య):లోన్ తాలూకు స్టేట్ మెంట్ ఇవ్వటం ఆలస్యమైందని ఆవేశంతో ఆర్టీఐ మాజీ కమిషనర్ శంకర్ నాయక్,అతడి కుటుంబసభ్యులు తమపై భౌతిక దాడి చేసినట్లు శనివారం మరిపెడ ఎస్బీఐ బ్యాంకు సిబ్బంది పోలీసులకు ఫిర్యాదు చేశారు.బ్యాంకు సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. మాజీ ఆర్టీఐ కమిషనర్ గుగులోతు శంకర్ నాయక్ సోదరుడు రాజు ఆయన తల్లి సాలి గ్యారంటర్ గా 2020లో పీఎంఈజీలో లోన్ తీసుకోవటం జరిగింది. అనంతరం నెలలు గడుస్తున్నా వాయిదాలు కట్టకుండా ఉండటంతో వారి అమ్మ గ్యారంటర్ అకౌంట్ నుంచి 2022లో సుమారు రూ.20లక్షలు బ్యాంకు జమ చేసుకుని లోన్ క్లోజ్ చేశారు. అయితే గత పది రోజులుగా క్లోజ్ అయిన లోన్ పాత స్టేట్ మెంట్ కావాలి ఆర్టీఐ మాజీ కమిషనర్ శంకర్ నాయక్ బ్యాంకు మేనేజర్ ను అడుగుతుండగా,మేనేజర్ సదరు పర్సన్ లేదా గ్యారంటర్ కు మాత్రమే స్టేట్ మెంట్ ఇవ్వటం జరుగుతుందని,అదర్ పర్సన్ కు ఇవ్వటం జరగదని సమాధానమిస్తూ వస్తున్నారు.ఈ క్రమంలోనే శనివారం సాయంత్రం కూడా ఆర్టీఐ మాజీ కమిషనర్ తల్లి, భార్యతో కలిసి వచ్చి మళ్లీ స్టేట్ మెంట్ ఇవ్వాలని ఘర్షణకు దిగారు.మేనేజర్ ససేమిరా అనటంతో ఆగ్రహించి ఒక్కసారిగా మేనేజర్,ఫీల్డ్ ఆఫీసర్లపై శంకర్ నాయక్ భార్య భౌతిక దాడి చేసినట్లు బ్యాంకు సిబ్బంది తెలిపారు. అనంతరం పోలీసులు స్టేషన్ తీసుకెళ్తుండగా అక్కడి నుంచి పరారయ్యాడు.ఈ మేరకు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

# బీసీలు అంత ఏకం అవ్వాలి



**బీసీ పవర్ రాష్ట్ర అధ్యక్షులు,బీసీ కులాల ఐక్యవేదిక ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు అబోతు రాజు యాదవ్**

**హలో బీసీ, ఛలో వరంగల్ సభకు బీసీలు భారీగా తరలిరావాలనిపిలుపు!**

**బీసీ రాజకీయ యుద్ధ భేరి పోస్టర్ ఆవిష్కరణ**

కొత్తగూడ ఫిబ్రవరి 01 (మేజర్ న్యూస్ (సూర్య)బీసీల రాజకీయ యుద్ధభేరి సభకు బీసీలు అంత ఒక్కటై మనకు జరుగుతున్న అన్యాయాన్ని ఎదురించడానికి మనకు రావాల్సిన రిజర్వేషన్ లకై బీసీలు చైతన్యం కావాలని మన బలం మన బలగం ఏందో ఆ దొరలకు తెలియాలంటే వరంగల్ లో జరిగే బీసీల రాజకీయ యుద్ధభేరి కి అందరు ఒక్కటై ఒక కుటుంబం ల సభ కు తరలి రావాలని బీసీ పవర్ రాష్ట్ర అధ్యక్షులు,బీసీ కులాల ఐక్యవేదిక ఉమ్మడి వరంగల్ అధ్యక్షులు అబోతు రాజు యాదవ్ పిలుపునిచ్చారు.శనివారం కొత్తగూడ మండల కేంద్రంలోని బీసీ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు రాజు ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మండలంలోని అన్ని బీసీ కులాల మండల అధ్యక్షుల చేతుల మీదగా ఫిబ్రవరి 2వ తేదీ ఆదివారం నాడు హనుమకొండ లోని కాకతీయ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానం లో నిర్వహించా బీసీ రాజకీయ యుద్ధ భేరి పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బీసీ పవర్ రాష్ట్ర అధ్యక్షులు,బీసీ కులాల ఐక్యవేదిక ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు అబోతు రాజు యాదవ్ మాట్లాడుతూ... ఫిబ్రవరి 2 నా వరంగల్ లో జరిగే బీసీ సభకు భారీ ఎత్తున తరలి వచ్చి, విజయవంతం చేయాలని తరతరాలుగా కొన్ని సామాజిక వర్గాల చేతిలోనే అధికార పాలన పగ్గాలు ఉండటం చేత వెనుకబడిన బీసీలంతా ఏకమయ్యే సమయం ఆసన్నమైంది. 78 ఏళ్ల స్వాతంత్ర భారత దేశంలో బీసీ ల స్థానం రోజు రోజుకు దిగజారి పోతుందని బీసీ లను ఓటర్లుగా ఓట్ల రాజకీయం కోసమే వాడి రాజ్యాధికారానికి దూరం చేసారని ఉపాధి, రాజకీయాల్లో లేకుండా పోయిందన్నారు. రాజ్యాధికారం'లో మన వాటా కోసం, పోరాడడానికి పోరుగల్లు మన ఓరుగల్లు గడ్డమీద రాజకీయ యుద్ధ భేరి మోగిద్దామని పిలుపునిస్తూ ప్రతి బీసీ బిడ్డ ఫిబ్రవరి 2న జరిగే బీసీ రాజ్యాధికార సాధన' లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ గగన్, కొత్తగూడ మండల అన్ని బీసీ కులాల మండల అధ్యక్షులు...... బీసీ సంఘము నాయకులు కొమ్మన బోయిన వేణు యాదవ్,యాదవ సంఘం అధ్యక్షులు, నేనుబోతుల లింగన్న,కుర్మ సంఘం అధ్యక్షులు ముదురు మల్లయ్య,ముదిరాజ్ సంఘం అధ్యక్షులు అల్లాడి రాజు,మునూరు కాపు సంఘం అధ్యక్షులు దానం వెంకన్న,పూసల సంఘం అధ్యక్షులు నర్సింగరావు,లక్కామరి కాపు సంఘం అధ్యక్షులు శ్రీనివాస్,గంగిరెద్దుల సంఘం అధ్యక్షులు ఆవుల రమేష్, నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు సదానందం,రజక సంఘం అధ్యక్షులుసాంబయ్య,కుమ్మరి సంఘం అధ్యక్షులు అశోక్,మేర సంఘం అధ్యక్షులు బిక్షపతి,వడ్డెర సంఘం అధ్యక్షులు రమేష్, విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు సత్యం,పద్మశాలి సంఘం అధ్యక్షులు రాజన్ బాబు,అరే సంఘం అధ్యక్షులు అశోక్ రావు,మైనారిటీ సంఘం అధ్యక్షులు అజ్మీర్, బెస్త సంఘం అధ్యక్షులు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని ఆఫ్రానికత్ ను అభినందించిన ఉపాధ్యాయ బృందం





కేసముద్రం, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్ (సూర్య):ఎస్ సీ ఈ ఆర్ టీ తెలంగాణ,ఈ ఎల్ టీ ఏ సంయుక్తంగా నిర్వహించి న ఇంగ్లీష్ లాంగ్వేజ్ ఒలింపియాడ్ లో మహ బూబాబాద్ జిల్లాలో మొదటి స్థానం సాధించిన కేసముద్రం స్టేషన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని మహమ్మద్ ఆఫ్రానికత్ రాష్ట్రస్థాయిలో ఉపన్యాస పోటీలో ఐదవ స్థానం సాధించి రాష్ట్రస్థాయి అధికారుల మన్ననలను పొందింది.ఈ సందర్భంగా విద్యార్థినిని, గైడ్ టీచర్ శ్రీనివాసులు ను పాఠశాల ప్రధానోపాధ్యా యులు బి. రాజు, పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు.అభినందించిన వారిలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, నర్సింహ రెడ్డి, కుమార స్వామి, మధు,యాదగిరి, మదన్మోహన్,శ్రీనివాసులు, ముదిగిరి సదయ్య, బొల్లెద్దు చందర్,భద్రాసింగ్, లక్ష్మి కుమారి, శ్రీనివాస్, ఫిజికల్ డైరెక్టర్ కొమ్ము రాజేందర్,జ్యోతి, సత్యనారాయణలు ఉన్నారు.

## కాపర్ వైర్ చోరీ



కురవి పిబ్రవరి 1,మేజర్ న్యూస్ (సూర్య):ట్రాన్సఫార్మర్ లో కాపర్ వైర్ ను గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేసిన సంఘటన సీరోల్ మండలం కాంపల్లి శివారు లో శనివారం వెలుగు లోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే రైతులకు వ్యవసాయ బావులకు విద్యుత్ సరఫరా చేసే 25కె వి ట్రాన్సఫార్మర్ ను పగులగొట్టి కాపర్ వైర్ ను శుక్రవారం రాత్రి దుండగులు ఎత్తుకెళ్లారు . స్థానికులు గమనించి విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వగా వారు పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసినట్లు తెలిపారు .పిర్యాదు మేరకు సీరోల్ ఎస్సై నగేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 01(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం బొల్లోనిపల్లి గ్రామానికి చెందిన పొన్నం రాహుల్ కి రూ.45 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొల్లి సుమన్ బాధితుడికి శనివారం అందజేశారు. ఈ సందర్భంగా చెక్కు మంజూరుకు కృషి చేసిన మండల పార్టీ అధ్యక్షులు చిట్టెంపెల్లి ఐలయ్య కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పొన్నం వెంకటేశ్వర్లు, పోల్సాని గోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన బాగుందా -పామ్ హౌస్ పాలన బాగుందా

**-ట్విట్టర్ పోల్ తో కాంగ్రెస్ అబాసు పాలు.**
**-తెలంగాణ రాష్టం కాంగ్రెస్ పార్టీ ఎ టి ఎమ్.**
**-తుపాకీ రాముని తీరు సీఎంరేవంత్ మాటలు.**
**-రైతు బంధువు కె సి ఆర్ -రైతు రాబంధు సీఎం రేవంత్.**
**-కాంగ్రెస్ నాయకుల వైఖరి ఊసరవెల్లి తీరు**
**-బి ఆర్ ఎస్ కు నాలుగు కోట్ల ప్రజలే హై కమాండ్.**
**-ఢిల్లీ నలుగురు కాంగ్రెస్ హైకమాండ్.**
**-రైతు భరోసా వాయిదాల డ్రామా. కాంగ్రెస్ హామీల భ్రాంతి**
**-కాంగ్రెస్ అనుభవ లేమి, అవగాహన రాహిత్య పాలన**
**-420 రోజుల పాలనలో 420 హామీలు గాలికొదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.**
**-73 వేల కోట్లతో రైతులను ఆదుకున్న బీఆర్ఎస్ ప్రభుత్వం.**
**-కాంగ్రెస్ పాలన లో గురుకులాల్లో కాలుష్య ఆహారం.**
**-55 మంది విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం.**
**-బి ఆర్ యస్ కార్యకర్తలు అధైర్యపడొద్దు. పార్టీ మీకు అండగా ఉంటుంది.**
**-మాజీ మంత్రి ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్.**



డోర్నకల్ ప్రతినిధి పిబ్రవరి 1,మేజర్ న్యూస్ (సూర్య ):పామ్ హౌస్ పాలనా బాగుందా -ప్రజాపాలన ట్విట్టర్ లో పోల్ పెట్టి పరువు పోగొట్టుకుని కాంగ్రెస్ ప్రభుత్వం అబాసుపాలయిందని మాజీ మంత్రి ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ అన్నారు. శనివారం డోర్నకల్ కేంద్రం లో మీడియా తో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ ప్రజలు పామ్ హౌస్ పాలనే బాగుందనడం తో సి ఎం రేవంత్ ఏం మాట్లాడాలో తెలియక కాంగ్రెస్ అఫీషియల్ ఐడి ట్విట్టర్ లో పోస్ట్ చేసి టిక్ టాక్ లో పోల్ పెట్టినం అని మాట్లాడటం విడ్డురంగా ఉందని ఆమె అన్నారు. ప్రజాపాలన బాగుందా -కెసిఆర్ పాలన బాగుందా అని పెడితే బాగుండేదని ప్రజలు కెసిఆర్ పాలన నూటికి నూరుశాతం బాగుందని పోల్ కు మద్దతుగా కెసిఆర్ పక్షాన నిలిచేవారని ఆమె అన్నారు. కేవలం అక్కసుతోనే ప్రజాపాలన బాగుందా పామ్ హౌస్ పాలన బాగుందా అని పెట్టారని ఏది ఏమైనా తెలంగాణ కు దశ దిశ కెసిఆర్ ఏ నని ఆమె అన్నారు. 420 రోజుల పాలనలో 420 హామీలు గాలికొదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగు పథకాలు ఒకేసారి అమలు చేస్తామని చెప్పి మాట మాటకి మాట మారుస్తున్న సీఎం రేవంత్ రెడ్డి వైఖరి తుపాకీ రాముని మాటలోలే అడుక్కుంటానికి వచ్చి కోళ్లకి నూకలు లెవ్వు అన్న చందంగా ఉందని అన్నారు. 73 వేల కోట్లతో బి ఆర్ ఎస్ ప్రభుత్వం రైతులను ఆదుకుందని అన్నారు. ముమ్మాటికీ రైతు బంధువు కెసిఆర్ అని రైతు, నిరుపేదల పాలిట రాబంధు సి ఎం రేవంత్ రెడ్డి అని అన్నారు. తమ స్వ స్వార్థం కోసం హైదరాబాద్ లో మూసి నదిని పునరిద్దీకరణ పేరుతో హైడ్రా తో డ్రామా మొదలుపెట్టి అనేక ఏళ్లుగా జీవనోపాధి కొనసాగించుకుంటున్న వారి బ్రతుకులను ఛిద్రం చేస్తూ సుందరీకరణ పేరుతో పేదల ఇండ్లను కూల్చి నిరాశ్రయులను చేశారన్నారు. రైతులకు పూర్తి రుణమాఫీ చేయకుండా ప్రభుత్వం మోసం చేసిందని ఆమె అన్నారు. పేదవాళ్లకు ఇచ్చే పెన్ష న్, రైతు బంధు, పండించిన వడ్లకు బోనస్ కు దిక్కు లేదు -సంక్షేమ పథకాల ఊసులేదు కానీ లక్షా యాభై వేల కోట్ల ను మూసీ పేరుతో తెలంగాణ సంపదను ఢిల్లీ పెద్దలకు దోచిపెట్టడమే లక్ష్యం గా పెట్టుకున్నారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పార్టీకి ఏ టి ఎం లా మారిందన్నారు. రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ నాయకుల వైఖరిని చూస్తూ ఊసరవెల్లులు సిగ్గుపడుతున్నాయని అన్నారు. ఇచ్చిన హామీలను అమలు పరిచే వరకు కెసిఆర్ కాంగ్రెస్ పార్టీ ని వదలడు అని అన్నారు. అధికారం కొద్దిరోజులు మాత్రమే కాంగ్రెస్ ఎమ్మెల్యే లు ఊర్లలో తిరగలేని పరిస్థితి ఉందని అన్నారు. గద్దెనెక్కిన తొలి నాళ్లలో కాంగ్రెస్ పార్టీ జాతీయ పార్టీ అని తమకు అన్ని తెలుసు అని ఇప్పుడు రాష్ట్రాన్ని అదోగతి పాలు చేశారన్నారు. 13వేల కోట్ల రెవిన్యూ లోటు బడ్జెట్ తో రాష్ట్రము లో అవగాహనరాహిత్య, అనుభవలేమి పాలనతో అగమ్య గోచరపరిస్థితి నెలకొందని ఆమె అన్నారు. పలు మార్లు ప్రదక్షిణలు చేసిన రేవంత్ రెడ్డిని ఢిల్లీ పెద్దలు నమ్మే పరిస్థితి లేదని అన్నారు. మార్పు అంటే విగ్రహాల మార్పు కాదు. నమ్మి ప్రజలు అవకాశమిస్తే కాంగ్రెస్ పార్టీ నైజం ఇంతేనని ప్రజలు గమనించారాని అన్నారు. 420రోజుల పాలనలో 420 మంది రైతులు ఆత్మ హత్య లకు పాల్పడ్డారని ఆమె అన్నారు. త్వరలోనే అప్పులు తీర్చలేక ఆత్మహత్య చేసుకున్న రైతు దరావత్ రవి కుటుంబాన్ని త్వరలోనే పరామర్శిస్తామని బి ఆర్ ఎస్ పార్టీ కెసిఆర్ అండగా నిలబడుతారని తెలిపారు. బి ఆర్ ఎస్ పార్టీ కి నాలుగు కోట్ల ప్రజలు హైకమాండ్ అని , కాంగ్రెస్ పార్టీకి ఢిల్లీ లో నలుగురు పెద్దలే హైకమాండ్ అని ఎద్దేవా చేశారు. ఇచ్చిన హామీలు ఎపుడు అమలు చేస్తారని ప్రజలు అడిగితే మల్లొచ్చే ఆదివారం, మల్ల సోమవారం అంటారని వరుస వాయిదాలతో పబ్బం గడుపుతూ మార్చి 31 కి అంటున్నారని ఇదేనా ప్రజా ప్రభుత్వ తీరని విమర్శించారు. రైతు భరోసా వాయిదాల డ్రామా,కాంగ్రెస్ హామీలంతా భ్రాంతి గానే మిగులు

తాయని ఆమె అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వనికి పరిపాలన మీద అవగాహన లేక పరిపాలన చేతకాక బిఆర్ఎస్ పార్టీ మీద నిందలు వేయడం తప్ప మరేమి తెలియదని ప్రజలు గమనిస్తున్నారని వారన్నారు. కాంగ్రెస్ పాలన లో గురుకులాల్లో కాలుష్య ఆహారంతో 55 మంది విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడిందని అన్నారు. నాలుగు సంవత్సరాలు పోరాడుదామని, ప్రజల పక్షాన నిలబడుదామని బి ఆర్ యస్ కార్యకర్తలు అధైర్యపడొద్దు పార్టీ వారికి అండగా ఉంటుందని అన్నారు.

## ఎన్ఓపీఏ 2025 క్యాలెండర్ ఆవిష్కరణ



కేసముద్రం, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్ (సూర్య): నాయి బ్రాహ్మణ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ ఆధ్వర్యంలో రూపొం దించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను కేసముద్రం మండల నాయి బ్రాహ్మణ సేవా సంఘ అధ్యక్షులు లింగాల నేతాజీ చేతుల మీదుగా శనివారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులంతా ఐకమ త్యంగా ఉండి కుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, నాయి బ్రాహ్మణులు అన్ని రంగా లలో ఉన్నతమైన స్థాయిలో ఉండాలని, 55 సంవత్సరాల వయస్సు దాటిన నాయి బ్రాహ్మణ కులస్తులకు ప్రభుత్వం పెన్షన్ సౌకర్యం, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాలను మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి లింగాల రమేష్, మండల బాధ్యులు సింగారపు సురేందర్, జంపాల అంజయ్య, జంపాల రామ్మూర్తి, జంపాల లక్ష్మీనారాయణ, లింగాల నరసయ్య, లింగాల సుదర్శన్, జంపాల విక్రం, నాగవల్లి రఘు, లింగాల యాకన్న, లింగాల రమేష్, లింగాల రాజు, కొత్తపల్లి ప్రవీణ్, జంపాల రాము, ఆదర్శ, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సొంత ప్రయోజనాలకు ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురిచేస్తే సహించను-ఎమ్మెల్యే మురళి నాయక్





### తెలంగాణ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే..

కేసముద్రం, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్ (సూర్య):సొంత ప్రయోజనాల కోసం, ప్రిన్సిపాల్ ఉపా ధ్యాయులను ఇబ్బందులకు గురిచేస్తే సహించేది లేదని ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళీ నాయక్ హెచ్చరించారు. తెలంగాణ గిరిజన సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు ఫుడ్ పాయిజాన్ జరిగి ఆసుపత్రి పాలయ్యారని పత్రికల్లో వచ్చిన కథనాల నేపథ్యంలో శనివారం మండల కేంద్రంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను ఎమ్మెల్యే మురళి నాయక్ సంద ర్శించారు.ఈ సందర్భంగా ఇంచార్జి ప్రిన్సిపాల్ తో పాఠశాలలో జరిగిన విద్యార్థినిల ఫుడ్ పాయిజన్ విషయంపై పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల పాఠశాలకు ఇంచార్జి ప్రిన్సిపాల్ గా వచ్చానని, క్యాటరింగ్ సిస్టమ్, పేరెంట్స్ మధ్య నెలకొన్న వివాదాలతో ఉపా ధ్యాయులకు,విద్యా ర్థులకు సమస్యలు తలెత్తు తున్నాయని, క్యాటరింగ్ విధానాన్ని రద్దు చేసి పర్మనెంట్ విధానాన్ని ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు విన్నవించారు. అనంతరం ఎమ్మెల్యే పాఠశాలలోని వంట గదులను, స్టోర్ రూములను పరిశీలించి, విద్యార్థినిలతో మాట్లా డారు.మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం, సరియైన విద్య,వసతులు సక్రమంగా ఉన్నాయా లేదా అని అడిగి తెలుసు కున్నారు. అంతే కాకుండా విద్యార్థులకు ఇంకేమైనా ఇబ్బందులు ఎదురైతే తన దృష్టిని తీసు కురావాలని ఈసందర్భంగా ఎమ్మెల్యే సూచించారు.పాఠశాల, విద్యా విధానంతో సంబంధం లేకుండా ఎవరైనా బ్లాక్ మైయిల్ చేసేందుకు ప్రయత్నం చేస్తే వారిపై చర్యలు తీసు కుంటామని ఈసందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకోని రావాలని, వాటి పరిష్కారం కోసం తనవంతు సహాకారం ఉంటుందని ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు , ప్రాంతీయ అథారిటీ సభ్యులు రావుల మురళి , మాజీ సోసైటీ చైర్మన్ బండారి వెంకన్న, సీనియర్ నాయకులు బండారు దయాకర్,జిల్లా యువజన సంఘం అధ్యక్షులు అజ్మీరా సురేష్ నాయక్, మార్కెట్ డైరెక్టర్ అయూబ్ ఖాన్,వేముల శ్రీనివాస్ రెడ్డి,తరాల వీరేష్ యాదవ్, మాజీ సర్పంచ్ భూక్యా శ్రీనివాస్ నాయక్, మాజీ ఉప సర్పంచ్ బానోత్ చిన్న వెంకన్న, గొల్లపల్లి మహేందర్, మహమ్మద్ నవాజ్ అహ్మద్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిండా ముంచిన భవిత శ్రీ







### నమ్మి చిట్టి లు వేస్తే ఆగం చేసిన యజమాన్యం

### ఇంటి ముందు నిరహార దీక్ష చేసిన భాదితులు

వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి1 మేజర్ న్యూస్(సూర్య)కూలి నాలి చేసి పైసా పైసా కూడా పెట్టి నమ్మి చిట్టీ లు వేస్తే నిండా ముంచాడని బాధితులు ఆవేదన చెందుతున్నారు. వరంగల్ నగరంలోని భవిత శ్రీ చిట్ ఫండ్స్ లో చిట్టి లు వేస్తే గడువు ముగిసినంక రావాల్సిన డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని భవిత శ్రీ చిట్ ఫండ్స్ భాదితులు కన్నీరుమున్నీరయ్యారు. వరంగల్ నగరంలోని పిన్నవారి వీధిలో ఉన్న భవిత శ్రీ చిట్ ఫండ్స్ లో మోసపోవడానికి ప్రధాన కారణం మేనేజింగ్ డైరెక్టర్ మాజీ మేయర్ గుండా ప్రకాష్ రావు అని వారి ఇంటి ముందు బాధితులు నిరహార దీక్ష చేసిన కనికరం లేదని భాదితులు అంటున్నారు.

అతని మాటలు నిజమని నమ్మి లక్షలు చిట్టి లు,ఫిక్స్డ్ డిపాజిట్లు చేసామని తీర సమయానికి ఇలా మోసం చేస్తున్నారని తెలిపారు. మా డబ్బులు వచ్చే విధంగా జిల్లా అధికారులు చోరవ చూపి న్యాయం చేయాలని భాదితులు మొరపెట్టుకున్నారు. చిట్ ఫండ్స్ పేరు తో మోసం చేయాలని చూస్తున్న వారిని చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని బాధితులు వేడుకున్నారు.

మురళీధర్ రాజ్ శనివారం కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ మురళీధర్ రాజ్ మాట్లా డుతూ... ఆటోలలో, ట్రాలీ ఆటోలలో స్థాయికి మించి కూలీలను ప్రయాణికులను తీసుకుపోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, పరిమితికి మించి కూలీలు, ప్రయాణికులను తీసుకు వెళ్లిన ఆటో, ట్రాలీ ఆటో డ్రైవర్ల పై చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం ఎస్సై మురళీధర్ రాజ్ కూలీలతో మాట్లాడుతూ.. ఆటోలలో స్థాయికి మించి ప్రయాణిస్తే ప్రమాదాలు జరిగితే ప్రాణం పోయే పరిస్థితి నెలకొం టుందని, ఎట్టి పరిస్థి తులలో ఆటోలలో పరిమితి మించి ప్రయాణం చేయవద్దని తెలిపారు.

# బీసి రాజకీయ యుద్ధబేరిని విజయవంతం చేద్దాం



### తెలంగాణ బీసి ఐఖ్య వేదిక రాష్ట్ర

### అధ్యక్షులు సోమిడి అంజన్న

హన్మకొండ ప్రతినిధి ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్ సూర్య:

బీసి లకు రాజ్యాధికారమే ధ్యేయంగా నేడు ఓరుగల్లు గడ్డపై జరుగుతున్న బిసి ల రాజకీయ యుద్ధభేరి భారీ బహిరంగ సభకు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని తెలంగాణ బిసి కులాల ఐఖ్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు సోమిడి అంజన్న బిసి కులాలకు పిలుపునిచ్చారు. శనివారం హన్మకొండ హరిత కాకతీయలో ఐఖ్య వేదిక నాయకులతో కలిసి మాట్లాడుతూ తెలంగాణా బడుగు బలహీన వర్గాల గొంతుకు తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ సభకు గ్రామస్థాయి నుండి స్పందన వస్తుందని అన్నారు. గత పది సంవత్సరాల తెలంగాణ రాష్ట్ర సమితి పాలనలో బీఆర్ఎస్ బిసి లను వంచించిందని నేడు అధికారంలో వున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం కాంగ్రెసు మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని, కామారెడ్డి బిసి డిక్లరేషన్ ను అమలు చేయాలని అంజన్న కోరారు. స్థానిక ఎన్నికలల్లో బిసి లను 42 శాతం రిజర్వేషను కల్పించిందని, ఈడబ్ల్యుఎస్ ను రద్దు చేయాలని అంజన్న డిమాండ్ చేశారు. రాబోయే2028 ఎన్నికలల్లో తెలంగాణలో “మేమెంతో – మాకంత” అనే నినాదంతో పోరాడి తెలంగాణ బిసి ముఖ్యమంత్రిని చేయుటకు అన్ని వర్గాలు పార్టీలకతీతంగా పోరాడాలని అంజన్న అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి ప్రత్యేకాధికారి నాయకులు సిద్ధిరాజా యాదవ్, పిట్టల శ్రీనివాస్ ముదిరాజ్ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు గోదాసి చిన్న రాజు, సుమన్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.